హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
గురువారం
8-3-1979
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం: 6[illegible]
సంచిక: 250
పుటలు: 6
వెల: 30 పైసలు

న్యూ కోషుల విలాస్
న్యూ కోషుల విలాస్ * సరసంగా పొదుపు పేరు పేరూరు.

అమృతాంజనము
దగ్గు, జలుబులను చప్పున తగ్గించే చల్లని మందు

చెన్నారెడ్డి మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం: 15, 16 తేదీల్లో అసెంబ్లీ చర్చ

ముఖ్యమంత్రిపై హక్కుల తీర్మానానికి కూడా నోటీసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 7

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నాయకత్వాన గల రాష్ట్ర మంత్రివర్గంపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడానికి, శాసనసభ నేటి ఉదయం అనుమతి యిచ్చింది.

అవిశ్వాస తీర్మానంపై శాసనసభ ఈనెల 15, 16 తేదీలలో చర్చ జరుపుతుంది.

సభాపతి సభా కార్యక్రమం నిర్వహణ సంప్రదాయాన్ని సంప్రతించిన పిమ్మట ఈ తేదీలను నిర్ణయించారు.

అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రతిపాదించారు. తీర్మానం చర్చకు తీసుకోవాలని సభలోని పదవ వంతు సభ్యులు దానిని సమర్థించవలసి వుంటుంది. తీర్మానానికి తగినంత మంది సభ్యుల మద్దతు వున్నందున, చర్చకు అనుమతి యివ్వబడినట్లు సభాపతి శ్రీ దివి కొండయ్య చౌదరి ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల అనంతరం సభాపతి శ్రీ కొండయ్య చౌదరి మంత్రివర్గంపై అవిశ్వాసాన్ని ప్రకటించడానికి తమకు నోటీసు అందిందనీ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న, ఉపనాయకుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ భాటం శ్రీరామమూర్తి, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ప్రభృతులు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు సంతకాలు యిచ్చినట్లు సభాపతి ప్రకటించారు.

తీర్మానం చర్చకు తీసుకోవాలనీ ప్రతిపక్ష నాయకుడు లచ్చన్న ప్రతిపాదించగా, ప్రతిపక్ష సభ్యులంతా బలపరుస్తూ తమ స్థానాలలో నిలబడ్డారు.

అవిశ్వాస తీర్మానాన్ని వెంటనే చర్చకు తీసుకోవచ్చనీ, అభియోగాల పత్రం తమ వద్ద సిద్ధంగా వుందనీ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి అన్నారు.

అవిశ్వాస తీర్మానంతో పాటే యిచ్చిన హక్కుల తీర్మానంపై సభలో కొంత వాగ్వివాదం నడిచింది. హక్కుల తీర్మానం గురించి సభలో ప్రస్తావనకు అవకాశం యివ్వాలని శ్రీ జైపాల్‌రెడ్డి ప్రభృతులు వాదించారు. సభా కార్యక్రమంలోని 141వ నిబంధన కింద హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి ముందు సమ్యుడు తమవాదాన్ని చెప్పే అవకాశం యివ్వాలనీ శ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు.

హక్కుల తీర్మానాన్ని ఇంకా తాము పరిశీలిస్తున్నామనీ, సభా కార్యక్రమంలోని 168వ నిబంధన కింద తాము అనుమతియిచ్చే వరకు హక్కుల తీర్మానం గురించి ప్రస్తావించే వీలు లేదని సభాపతి (శ్రీ కొండయ్య) చౌదరి స్పష్టం చేశారు.

ఈ దశలో కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ సి. హెచ్. శ్యామలరావు ప్రతిపక్ష సభ్యులను వారించి చేసిన వ్యాఖ్యను సభా రికార్డుల నుండి తొలగిస్తున్నట్లు సభాపతి ప్రకటించారు. శ్రీ శ్యామలరావు వ్యాఖ్యకు ప్రతిపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరాలను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

ప్రశ్నోత్తరాల ప్రారంభమవడానికి ముందే ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ జైపాల్‌రెడ్డి అవిశ్వాస తీర్మానం, హక్కుల తీర్మానం ముందు చర్చకు చేపట్టాలనీ వాదించారు. ప్రశ్నోత్తరాల పివయంలో అవకు చాల ఆసక్తి వున్నప్పటికీ, అవిశ్వాస తీర్మానికి ప్రాధాన్యత యివ్వాలనీ శ్రీ జైపాల్‌రెడ్డి లేవనెత్తి సభ్యులు గందరగోళం చేయబోయారు. సభాపతి ప్రశ్నోత్తరాలు చేపట్టారు.

శ్రీ భాటం శ్రీరామమూర్తి నూటనొక్కటి బుధవారం 1 గంటకే అవిశ్వాస తీర్మానాన్ని గూర్చి కార్యక్రమం నిర్ణయం సంఘం సమావేశం గావడానికి సభాపతి అంగీకరించారు. మంత్రివర్గం ఏర్పాటు అయిన వార్షికోత్సవం సభలో నిన్ననే జరుపుకున్నామనీ, పరువునాడు అవిశ్వాస తీర్మానం నోటీసు వ్యవహారం వచ్చిందనీ శ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు.

ఖాదిల్కర్ మృతి

పూనె, మార్చి 7:
మాజీ లోక్‌సభ ఉపసభాపతి, మాజీ కేంద్రమంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ నేడిక్కడ మరణించారు.

పూపరితిత్తులలో నొప్పి రావడంతో శ్రీ ఖాదిల్కర్ ఫిబ్రవరి 15 న ఇక్కడి ఒక ప్రయివేట్ నర్సింగ్ హోంలో చేరారు. ఆరోగ్యం కొంత మెరుగు కావడంతో ఫిబ్రవరి 27 న ఆయన తన నివాసానికి తిరిగివచ్చారు.

ఆలయ భూములు హరిజనులకు కౌలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్ మార్చి 7

దేవాలయాల భూములలో 50 శాతం హరిజన, గిరిజనులకు కౌలుకు యివ్వాలని ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు నేటి సాయంత్రం శాసన సభలో ప్రకటించారు.

తమ శాఖ పద్దులపై జరిగిన చర్చకు మంత్రి జవాబిస్తూ వచ్చే ఏడాది ఆదనంగా 70 షెడ్యూల్డ్ కులాల వారికి 100 మెనుకబడిన తరగతుల వారికి, 22 గిరిజనులకు విద్యార్థి వసతి గృహాలు నెలకొల్పనున్నట్లు తెల్పారు. 8 ఆశ్రమ పాఠశాలలుకూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

వచ్చే ఏడాది నుండి హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు సగం మొత్తం పాఠ్య పుస్తకాలు సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీ పద్మనాభ రాజు తెలియ జేశారు.

గిరిజన ప్రాంతాలలో అటవీ పరిశ్రమను అభివృద్ధికి 30 కేంద్రాలు ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెల్పారు.

బలహీన వర్గాలకు యిళ్ల స్థలాలు

(7 వ కాలం చూడుడు)

ఉత్తరప్రదేశ్ జనతా పార్టీలో తిరిగి సంక్షోభం?

న్యూఢిల్లీ, మార్చి 4.
ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గ నిర్మాణం రాష్ట్ర జనతాపార్టీలోని వైరి వర్గాలు తిరిగి ఒకరితో ఒకరు తలపడే స్థితిని తెచ్చిపెట్టింది.

ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్, తదితర కేంద్ర నాయకులలో తమ మంత్రివర్గం పూర్తి నిర్మాణం గురించి సంప్రతింపులు జరిపి లక్నోకు చేరుకోగానే ప్రత్యర్థి వర్గం నాయకుడు శ్రీ రాజనారాయణ్ పాండే లక్నోలో ఆయనకు ఒక హెచ్చరిక చేశారు. గౌరవప్రదమైన పరిష్కారం కాకానికి వీలు లేకుండా చేస్తే 'తిరుగుబాటు' జరగవచ్చునని శ్రీ పాండే హెచ్చరించారు.

ముఖ్యమంత్రికి మీరు ఏమని సలహా ఇచ్చారు అని ప్రశ్నించగా శ్రీ చంద్రశేఖర్ ఆరోపణకు నా సలహా అక్కర లేదు. ఆరోపణ సభలో వినిపించి వుండవచ్చు అన్నారు.

25 మంది మంత్రులను నియమించ గలిగినప్పుడు మరో ఇరవై మందిని కూడా అయినదే నియమించుకో గలరు" అని హామీగా జవాబిచ్చారు.

శ్రీ బనారసీదాస్‌తో తాను "ఇప్పుడు నన్ను సలహా అడగటంలో అర్థం లేదు. ప్రభుత్వాన్ని నడపవలసింది మీరే. నేను మీకు చిక్కులు తెచ్చి పెట్టదలచుకోలేదు" అని చెప్పినట్లు శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

ఇవటి జనసంఘం నాయకులు కూడా కోపంగా ఉన్నారు. తమ భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి వారు తమలో తాము చర్చలు జరుపుకుంటున్నారు. పరిస్థితి గురించి చర్చించడానికి ఈ రోజు రాత్రి ఇక్కడ జనసంఘం ఎం.పి.లు, మరికొందరు సమావేశ మవుతున్నారు.

యు. పి. లోని పరిణామాలు ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నాయకత్వానికి 'సవాలు' వంటి వని జనతా పార్టీలోని కొన్ని వర్గాలు భావిస్తున్నట్లు ఒక విలేఖరి తెల్పారు.

ప్రధానికి ఇది కావాలని తెచ్చిపెట్టిన సవాలని తాను అనుకోవడం లేదని శ్రీ చంద్రశేఖర్ జవాబిచ్చారు.

పార్టీ సమైక్యత, సమగ్రతలను కాపాడుకోవడం అత్యవసరమని ప్రతి ఒక్కరూ గుర్తించగలరని ఆశిస్తున్నట్లు, ఆయన చెప్పారు.

తిరుగుబాటు జరుపుతామని ప్రత్యర్థి వర్గం వారు తెలిపించడం వారిలోని నిరాశా నిస్పృహలను, ప్రజాస్వామ్య వ్యతిరేక పోకడను సూచిస్తున్నదని శ్రీ బనారసీదాస్ అభిప్రాయపడినట్లు, ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెల్పారు.

రిటైర్డ్ జడ్జిల రిట్ తోసివేత

హైదరాబాదు, మార్చి 7
ఉన్నతస్థాయికి చెందిన న్యాయశాఖ సర్వీసులో పనిచేస్తున్నవారి ఉద్యోగ విరమణ వయస్సు 55 మాత్రమేనని 58 ఏండ్లకు పొడిగించ వీలులేదని హైకోర్టు తీర్పునిచ్చింది. ఉద్యోగ విరమణ గావించిన శ్రీ ఆర్. పి. భీరామయ్య మరో ముగ్గురు జిల్లా మరియు సెషన్సు జడ్జీలు దాఖలు చేసిన రిట్ దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ జీవన్‌రెడ్డి కొట్టి వేశారు. తీర్పు ఇస్తూ తెల్పారు.

చైనా సైనిక ఉపసంహరణ: వియత్నాం ధృవీకరణ

హనోయ్, మార్చి 7: చైనా సైన్యాలు ఉపసంహరించుకుంటున్నట్లు హనోయ్‌లోని అభిజ్ఞ వర్గాలు ధృవీకరించారు.

17 రోజులపాటు జరిగిన యుద్ధంలో చైనా, వియత్నాంలు ఏదేశానికాదేశమే తామే విజయం కాంచినట్లు చెప్పుకుంటున్నాయి.

'పీపుల్స్ డెయిలీ' చైనా సైన్యాలు సాధించిన ముఖ్యమైన విజయాన్ని ప్రకటిస్తూ సంపాదకీయాన్ని వ్రాసింది.

హనోయ్‌లో వియత్నాం కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక 'నహాన్‌దాన్' సంపాదకీయాన్ని వ్రాస్తూ వియత్నాం ప్రజలు, సాయుధ దళాలు సున విజయాన్ని సాధించినట్లు పేర్కొన్నది. విరాంత్నామీజు శాంతిని కోరుతున్నారని, అందువల్ల వారు చైనా సేనలు వెనక్కి వెళ్ళిపోవడానికి వీలు కలిగిస్తున్నారని వార్తాపత్రిక వ్రాసింది. చైనా సేనలు వెనక్కి వెళ్తూ యుద్ధ చర్యలు సాగిస్తే, తగు విధంగా శిక్షించడం జరుగుతుందని హెచ్చరించింది.

(6వ కాలం తరువాయి)

నగరంలోని కొన్ని ప్రాంతాలలో నీటి సరఫరా బంద్

హైదరాబాదు, మార్చి 7
అసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్ వద్ద విద్యుత్ సప్లయ్ లేకపోవడం వల్ల దిగువ పేర్కొన్న జరిగిన ప్రాంతాలలో రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నీటి సప్లయ్ ఉండదని హైదరాబాదు వాటర్ వర్క్స్ డివిజన్ నం. 1 స్టిక్యూటివ్ ఇంజనీరు ప్రకటిస్తున్నారు.

ఈ ప్రాంతాలు మిగిలినట్లుగా, కాకతీయ నగర్, లోయిపల్లి, కెర్‌ఎడ్, హుసేన్ బోర్డు లాలీ (పెద్దపట్టుగడ), మహబ్ టాంక్ రోడ్డు నెం. 12, 13, అసిఫ్‌నగర్ ప్రాంతంలో కొంతభాగం, అప్పుపాటిగార్.

అయంకి వెంకట రమణయ్య కాలధర్మం

విజయవాడ, మార్చి 7
దాదాపు ఎనభై సంవత్సరాల పాటు గ్రంథాలయోద్యమ వ్యాప్తికి పరిశ్రమలు కృషి చేసి, సరస్వతీ సామ్రాజ్య సైధవాన్ని సాధించి, గ్రంథాలయోద్యమ పితామహుడుగా పేరు పొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య తమ 89వ ఏట నేటి ఉదయం ఇక్కడ కాలధర్మం చెందారని తెలియచేయటానికి చింతిస్తున్నాము.

శ్రీ వెంకటరమణయ్య భార్య కొంతకాలం

(9 వ పేజీ చూడుడు)

మరొక కొత్త శీర్షిక "వనితావాణి"

తెలుగు వారి సాంస్కృతిక వేదికగా ఉండటం ఆంధ్రపత్రిక ధ్యేయం;

గ్రామవాసులు, సినిమా ప్రేక్షకులు, విద్యార్థినీ-విద్యార్థులు మొదలయినవారి అభిప్రాయాలకి ఆంధ్రపత్రిక ఎటువంటి ప్రాచుర్యం ఇస్తోందో చదువరులకి తెలుసు.

వనితలకి కూడా ఒక చర్చావేదిక కల్పించాలనే ఉద్దేశంతో 6-4-'79 నుంచి మరొక కొత్త శీర్షిక మొదలు పెడుతున్నాము.

"వనితావాణి" అన్న శీర్షిక కింద ఆంధ్ర మహిళల లేఖలకి ప్రత్యేక ప్రాముఖ్యం ఇవ్వదలుచుకున్నాము.

"వనితావాణి" శీర్షికకి ఆడవారి దృక్పథాలని వివరించే లేఖలు రాసి పంపితే వాటిని ప్రచురించగలము.

"వనితావాణి" లేఖల వస్తువు ఏదయినా కావచ్చు! వనితలోకానికి ప్రస్తుతమయినదిగా ఉండాలి, అంతే!

"వనితావాణి" రచనలని ప్రతి శుక్రవారమూ ఆంధ్రపత్రికలో ప్రచురించగలము. ప్రచురణకి స్వీకరించిన ప్రతి లేఖ లేక రచనకీ ఒక నెరోజాలపాటు ఆంధ్రపత్రిక ఉచితంగా పంపగలము.

వనితలోకం ఈశీర్షిక జయప్రదం కావటానికి తోడుపడగలరని ఆశిస్తున్నాము!

"వనితావాణి" కి రాయదలుచుకున్నవారు ఈ కింది నిబంధనలని గమనించగలరు:

* ఈ శీర్షికలో వనితలు మాత్రమే పాలుగొనవచ్చు.
* రచయిత్రుల పూర్తి పేరు, చిరునామాలు పూర్తిగా తెలుగు లిపిలోనే స్పష్టంగా రాసి ఉండాలి.
* రచనలు 500 అక్షరాలకి పరిమితం అయిఉంటే మంచిది. [వింత తక్కువ అయితే అంత మంచిది!]
* కవరు లేదా ఇన్‌లాండ్ కవరు మీద స్పష్టంగా "వనితావాణి" అని రాసి ఉండాలి.
** రచనలు నిట్టి పరిస్థితిలోనూ తిప్పి పంపబడవు. రచయిత్రులు తపాలా బిళ్లలు, స్వంత చిరునామా కల కవరులు జతపరచ వక్కరలేదు.
* ప్రచురణ విషయంలోకాని, ఇంకే విషయంలోకాని ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
* "వనితావాణి" రచనలు లేదా లేఖలు ఈ కింది విధంగా విజయవాడకి గాని హైదరాబాదుకి గాని పంపగోరుతాము.

"వనితావాణి"
ఆంధ్రపత్రిక
గాంధీనగర్
విజయవాడ-520003

లేదా

"వనితావాణి"
ఆంధ్రపత్రిక
బషీర్‌బాగ్
హైదరాబాదు-500029.

ఆంధ్రపత్రిక
సంపాదకుడు

విశాఖలో అగ్ని ప్రమాదం: 9 మంది మృతి

విశాఖపట్నం, మార్చి 7
నేటి మధ్యాహ్నం ఇక్కడి కొబ్బరి తోట ప్రాంతంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో ఏడుగురు మహిళలు, ఒక బాలుడు, ఒక పురుషుడు మొత్తం 9 మంది మరణించారు. మరో ఎనిమిదుగురు గాయపడ్డారు.

ఆస్తినష్టం రు. 3 లక్షలు ఉన్నట్లు అధికారిత్వాన అంచనా వేయబడింది. రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ బి. ఎల్. నారాయణరావు తెల్పారు.

ఈ అగ్నిప్రమాదంలో 2 వేలకు పైగా పూరిళ్ళు నాశనమయ్యాయి. ఇంత పెద్ద పైన అగ్నిప్రమాదం ఇంతకు ముందెన్నడూ సంభవించలేదు. దాదాపు 10 వేల మంది నిరాశ్రయులయ్యారు.

ఈ అగ్ని జ్వాలలను అదుపులోకి తెవటానికి నిశాఖపట్నం పోలు (ఫైరు), వాయిదళం అగ్నిమాపక శిబిరాలు కూడా అనేక గంటలు కృషి చేశాయి.

ఎన్. జి. ఓ. ల సమస్యల సత్వర పరిష్కారం: ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 7

ఎన్. జి. ఓ. ల సమస్యలు గురించి వారి ప్రతినిధులు అర్జిక, రెవిన్యూ మంత్రితోనే స్నేహపూర్వకమైన వాతావరణంలో చర్చలు జరుపుతున్నారనీ, అవసరం ఏర్పడినప్పుడు చర్చల్లో తాము జోక్యం చేసుకొని, సత్వర పరిష్కారం చేయగలమనీ, ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేటి ఉదయం శాసనసభలో ప్రకటించారు.

ఈనెల రేపు తేదీ ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంయుక్త కార్యనిర్వాహక సమితి జరిపిన ప్రదర్శనపై లాఠీచార్జి ప్రయోగం గురించి సభా కార్యక్రమంలోని 329 నిబంధన కింద శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి (జనతా) శ్రీ ఎం. సోంకారి (మార్క్సిస్టు) ప్రభృతులు సభా దృష్టికి తెచ్చినప్పుడు ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తూ ఎన్. జి. ఓ. ల సమస్యలను తొందరగా పరిష్కరించాలనీ ప్రయత్నం జరుగుతున్నదనీ అన్నారు.

లాఠీచార్జి ప్రయోగం గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి, ఎన్. జి. ఓ. ల పూలేగింపు పోలీసులు నిర్దేశించిన మార్గం తప్పినందు వల్ల, ఆ చర్య తీసుకోవలసి వచ్చిందనీ అన్నారు. మార్గం తప్పడం ద్వారా ప్రదర్శకులు నిషేధాజ్ఞలను కూడా ఉల్లంఘించారనీ అన్నారు.

శ్రీయుతులు జైపాల్‌రెడ్డి, సోంకారి, భాటం (శ్రీరామమూర్తి), పూలసుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులపై బాష్పవాయు ప్రయోగాన్ని ఖండించారు. ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలనీ, లేనట్లయితే తీవ్ర పరిస్థితులు ఏర్పడగలవనీ వారు హెచ్చరించారు.

ఎన్. జి. ఓ. ల ప్రతినిధివర్గం సభాపతికి వినతిపత్రం సమర్పించారనీ, దానిపై విచారణ తీసుకున్నారనీ, ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రస్తావించారు.

ఎన్. జి. ఓ. ల 19 కోర్కెలు గల పత్రాన్ని అందుకున్నారనీ, వెంటనే ఆమోదించజాలే వాటిని సాధించుకుని, చర్చల ద్వారా మిగిలిన కోర్కెలు పరిష్కరించుకోవలసిందని తాము సలహా యివ్వామనీ, అందుకు వారు అంగీకరించారనీ సభాపతి శ్రీ కొండయ్య చౌదరి తెల్పారు. ఇప్పుడు ఇంకా సంభాషణలు సాగుతున్నాయని ఆయన అన్నారు.

హక్కుల తీర్మానంపై అణు ఇంధనాన్ని అమెరికా సప్లయి చేయలేకపోతేనే ఇతర ఏర్పాట్లు: మురార్జీ

న్యూఢిల్లీ, మార్చి 7:
అమెరికాతో తారాపూరు అణు విద్యుత్పత్తి కర్మాగారానికి అణుఇంధనం సప్లయికి సంబంధించిన వివాదం అమలులో వున్నంతకాలం ఏ ఇతర దేశం నుంచి ఇంధనం తెప్పించుకోవడానికి వీలువదని ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ రాజ్యసభలో వెల్లడించారు. అమెరికా గనుక సప్లయి చేయలేకపోతే భారతుకు ఈ వివాదంలో విధించబడిన పరతు నుంచి స్వేచ్ఛ లభిస్తుందని సూచించారు. మన అవసరాలు తెలుసుకోవడానికి అప్పుడు మనం ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవచ్చని, ఆ పరిస్థితికి మనం త్వరలోనే సిద్ధపడుతున్నామని స్పష్టం చేశారు.

సభలో ఎన్నివర్గాల సభ్యులు మొత్తం 34 మంది ఇచ్చిన సావధాన తీర్మానం నోటీసుకు సమాధానమిస్తూ అణుఇంధనం సరఫరా విషయమై భారత, అమెరికా ప్రభుత్వాల మధ్య ఎలాటి పేచీలు లేవని నొక్కి చెప్పారు. ఈ సరఫరాల గురించి అమెరికా అణుశక్తి రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయం ఈనెల మధ్యలో తెలుయగల దన్నారు. రైతు సప్లయి అమోదించి, సరఫరాలు జరిపించడంలో నిస్సందేహంగా ఆలస్యం జరిగిందని, అయితే ఇంధనకు అమెరికా ప్రభుత్వ బాధ్యత ఏమీ లేదని వివరించారు.

అమెరికాకుగాని మరి ఏ ఇతర అణ్వస్త్ర రాజ్యానికిగాని లోంగి వుండేదీ లేదనీ, అణ్వస్త్ర కనచం ఎంత పటిష్టం అంగీకారం కాలేదని పేర్కొన్నారు.

హైదరాబాదులోని అణుఇంధన సముదాయంలోని యురేనియం ఆక్సయిడ్ విభాగం తన మామూలు కెపాసిటీలో 1/5 వంతు మేరకు మాత్రమే పనిచేయు గలుగులోందని శ్రీ మురార్జీ లోక్‌సభలో శ్రీ మోహనరంగంకు తెలియజేశారు. దీనివలన నెలకు రు. 150 వేలు నష్టం వస్తోందని చెప్పారు. అణుశక్తి రంగంలో భారతీయ ప్రయత్నాలకు ఆటంకం కలుగకుండా అవసరమయిన చర్యలను ఏర్పాట్లు జరిగాయని చెప్పారు. శక్తివంతమయిన యురేనియం ఉత్పత్తి ప్రస్తుతం దేశంలో లాభసాటికాదని వివరం చేశారు.



అధిక బస్సు సౌకర్యాలకై చింతలబస్తీ విద్యార్థుల ఆందోళన: బస్సులపై రాళ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 7

చింతలబస్తీ బస్ స్టాప్‌లో బస్సులను ఆపాలనీ, మధ్యాహ్నం కాలేజి వదలిన సమయంలో 2.30—3.30 మధ్య పెద్ద బస్సులను నడపాలనీ; చింతలబస్తీ కాలేజివద్ద షెల్టర్‌ను నిర్మించాలనీ కోరుతూ హైదరాబాద్ ప్రభుత్వ కాలేజి విద్యార్థులు నేడు ఆందోళన జరిపారు. దీనితోడు నిన్న సాయంకాలం ఒకసిటీబస్సు ఉరలతోవున్న ఒక లారీని దాటి వెడుతుండగా, బస్సులోని ఒక విద్యార్థి గాయపడడం కూడా విద్యార్థుల ఆగ్రహానికి కారణమయింది.

ఈ ఉదయం 10 గంటల తర్వాత హైదరాబాద్ కాలేజివద్ద విద్యార్థులు బస్సులపై రాళ్ళు రువ్వడం ప్రారంభించారు, బస్సులను ఆపివేసారు. అంత పోలీసులు ఆర్.టి.సి. అధికారుల బోర్డు చేసికొని సమస్యను తాత్కాలికంగా సర్దుబాటు చేసారు. విద్యార్థుల కోర్కెలను గురించి వారితో శనివారం ఉదయం 11 గంటలకు ఆర్.టి.సి. అధికారులు చర్చ జరుపుతారు.

నిన్న గాయపడిన విద్యార్థి ఈ. కాలేజిలో బి.కాం. మొదటి సంవత్సరం చదువుతున్నాడు, పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ ఆనంద రావు, ఆర్.టి.సి. అధికారులు కాలేజివెళ్లి విద్యార్థులతో సంప్రదింపులు జరిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రశాంత పరిస్థితి నెలకొంది.

ఈ సంఘటనను గురించి కాలేజి ప్రిన్సిపాల్‌ను వివరించగా, కాలేజి ఆవరణలో ఎలాంటి సంఘటన జరగలేదనీ, ఆవరణలో విద్యార్థులు ప్రశాంతంగానే ఉన్నారనీ, ఆవరణ పూర్తిగా ప్రశాంతంగా ఉన్నదనీ ప్రిన్సిపాల్ శ్రీ కె. కె. రామారావు తెలిపారు.

ఈ సంఘటనను గురించి ఆర్.టి.సి. అధికారులను అడుగగా, 15 బస్సులను విద్యార్థులు నిలిపివేశారనీ, రాళ్ళు విసరడంవల్ల నాలుగు బస్సులు పాడయ్యాయనీ, ఒక గంటసేపటి అ రోడ్డులకి బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందనీ చెప్పారు. అయితే ఆ మార్గంలో బస్సులు దాదాపు రెండున్నర గంటలపాటు నడపలేదని విద్యార్థులు అన్నారు.

గాయపడిన విద్యార్థిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు. ఆ విద్యార్థికి కుడిచేతి వైపు ఉపరితిత్తులవద్ద కొంత బలమైన గాయంతగిలిందనీ, ఎక్స్‌రేలీయగా ప్రమాదం లేదని తెలిసింది.

విద్యార్థులను పోలీసులు కొట్టి కొంత మందిని నిర్బంధంలోనికి తీసుకున్నారని విద్యార్థి ప్రతినిధులు తెలిపారు. నిర్బంధంలోనికి తీసుకున్న విద్యార్థులను విడుదల చేయవలసిందిగా విద్యార్థులు పబ్లిక్, పోలీసు అధికారులను చుట్టు ముట్టారు. సాయుధ పోలీసుబలం కూడా రంగంలోనికి వచ్చింది. ఆ తర్వాత విద్యార్థులను పోలీసు లధికారులు శాంతపరచి, నిర్బంధంలోనికి తీసుకున్నవారిని వదలివేశారని తెలుసింది.

12 వ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 7:
ఉభయ కాంగ్రెసుల విలీనం సమస్యను గురించి చర్చించేందుకు ఈనెల 12వ కాంగ్రెసు కార్యవర్గం సమావేశాన్ని పార్టీ అధ్యక్షుడు శ్రీస్వరణ్‌సింగ్ ఏర్పాటుచేశారు.

ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా కార్యవర్గసభ్యులందరినీ, పి. ఏ. సి. అధ్యక్షులను కోరడమైంది.

THE INSTITUTE OF ENGLISH STUDIES
ఆంగ్ల భాషాబోధక సంస్థ,
మొదట మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాకం, మదరాసు-600 034
(పళ్లువరుకోటము ప్రక్కన)
కాలముచే వినాశము పొందని-మార్పులేని భాషా విద్యా విధానము
ప్రారంభించుట కొత్త తరగతులుగూర్చి సరిగా వచ్చినాని, 25 పైసల తపాలాబిళ్లతో లేఖను (వివరాలని పూర్తి వివరములను తెలుసుకొనుం. వెంటనే చేరుం.
16 సంవత్సరాల వయస్సునకు పైబడినవారు అధికపక్షము
ఒక సంవత్సరములో ఆంగ్లములో సంభాషించుటకును, వ్రాయుటకును సూత్రాలద్వారా
ప్రశాంతి సమయములో ప్రారంభమయినుండి కాని - లక్ష్యలక్షణ పరిశోధన పద్ధతులలోకాని
తేదీలకై దరఖాస్తు చేయుటకు ఆఖరు తారీఖు: 12-3-79
ఆంగ్లము నేర్చుకోవచ్చును.
G. SHANMUGASUNDARAM, Principal

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్య పుస్తక ముద్రణాలయము, పైడరాబాదు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
హైదరాబాదు—500004.

రేటు పెంపుదల ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్య పుస్తక ముద్రణాలయము, పైడరాబాదు నుండి రాష్ట్రమంతటా గల పదునెనిమిది జిల్లాలలోని ప్రాంతీయ విద్యాశాఖ కేంద్రములకు పాఠ్య పుస్తకములు సరాసరి చేయుటకుగా, మరియు బాగేపల్లి, తాండూరులు, మరియు బంగారు వస్తువులు ఖరీదు చేసే పట్టణములలోని రైల్వే స్టేషనుల నుండి/ బ్రాంచుపోస్టు కంపెనీలనుండి నిబంధనలు కాంపెండు నుండి గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్య ముద్రణాలయమునకు రవాణాచేయుటకు బ్రాంచుపోస్టు కంపెనీలనుండి 1979—80 సంవత్సరమునకు గాను నీలుచేయబడిన టెండర్లు కోరబడు చున్నవి. వ్యక్తిగత లారీలు ఉన్నవారికి ప్రాధాన్యము యివ్వబడును. చెల్లించవలసిన ధరావతు సైకము మొదలుగా గల పూర్తి వివరములు టెండరు ఫారము నిమిత్తము రు. 10.40 (పదిరూపాయిలు నలబది పైసలు మాత్రము) అక్కౌంటు ఆఫీసరు, ఏ. పి. గవర్నమెంటు బుక్‌సెల్, హైదరాబాదువారి పేర డ్రాఫ్టు ద్వారా జమకట్టి పొందవలయును. టెండరు 27—3—1979 సాయంత్రము 3.00 గంటలలోగా డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్య పుస్తక ముద్రణాలయము, పైడరాబాదు—500004 అను చిరునామాకు చేరునట్లు పంప వలయును. పై గడువు తదుపరి టెండరులు ఎంత మాత్రము తీసుకొనబడవు.

డైరెక్టరు

DGIPR 243/Advt/79

ఏజంట్లు కావలెను

మా ప్రత్యేక గాలిచిన పిల్లు, పంతులు కాటన్ కార్డ్సు, బెడ్‌షీట్సు, పిల్లు, దీపాలు అర్డర్లు బుకింగ్‌చేయుటకు కమీషన్ పిల్లు కావలెను. వివరములకు : Sabhapathi Industrials, Bhavani-638301.

రేడియో రిపేరింగ్

బ్రాడ్‌కాస్టర్, ఏ.ఎం/ఎఫ్.ఎం, సమస్త రేడియో యూనిట్ రిపేరింగ్‌నేర్పుటకు కొలువుకున్న కమలా నోట్సుకలవు. ఈ సిరీసులో మొదటి బ్యాచ్ 1.5.79 నుండి ప్రారంభమగును. వివరములకు పి పి పర్వీన్, సికిరేకర్, నల్లగొండజిల్లా, ఏ.పి.

టి. ఎస్. ఎస్. మానకొరి

బయలుదేరు పర్యటన

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమి.

ఏజంట్లు:

కె. ఎ. ఎ. షేక్ మహ్మద్ రవుఫ్ అండ్ కో. (ప్రై), లిమిటెడ్, 202, లింగిటెట్టి వీధి, మద్రాసు—600001.

పై నౌక మద్రాసు నుండి షెనాంగ్ మరియు సింగపూరులకు 11.3.79 సా 5 గంటలకు బయలుదేరును. పై నౌక నాగపట్టణంలో ఆగదు.

11.3.49 తేదీ ఉ. 9 గంటలకు వార్డ్ సేవలో ప్రయాణికులను నౌక లోనికి అనుమతించబడుదురు. నాగపట్టణం ప్రయాణీకులు తెల్లవారు మద్రాసులోనే నౌకను ఎక్కవలసిందిగా కోరబడుచున్నారు. 11.3.79 తేదీ సా. 1 గంట లోపుననే నౌకలోనికి ఎక్కుటకు పోజరు కాని ప్రయాణికులను తరాత ఎక్కుటకు అనుమతించరు.

హోలీ కానుకలకు వెళ్ళిన అంగన్వాడీ స్త్రీలకు అవమానం

దుంపటూరులో నలుగురికి గాయాలు

("ఆంధ్రప్రభ" వార్త)

మంచాల, మార్చి 6 : మంచాలలోని దారిపోయేవారిపై అంగన్‌వాడీ స్త్రీలకు అసభ్యకర రీతి అసభ్యకరంగా వర్తించిన ఘటన మంచాల మండలం దుంపటూరు గ్రామంలో జరిగింది. ఈ ఘటనలో గాయపడిన స్త్రీలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మంచాల మండలం దుంపటూరు గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మరికొందరు స్త్రీలు హోలీ పండుగ సందర్భంగా ఆ గ్రామంలోని ఇంటింటికీ వెళ్ళి పిండివంటలు సేకరించారు. ఆ తరువాత ఆ స్త్రీలు తిరుగు ప్రయాణమై మంచాల మండలం పోలీసు స్టేషన్ వద్ద ఆగి ఉన్నారు. ఆ సమయంలో అక్కడ ఉన్న కొందరు వ్యక్తులు ఆ స్త్రీలపై రంగు నీళ్ళు చల్లారు. ఆ తరువాత ఆ స్త్రీలపై అసభ్యకర రీతి అసభ్యకరంగా వర్తించారు. ఆ సమయంలో ఆ స్త్రీలు కేకలు వేయగా పోలీసులు వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనలో గాయపడిన స్త్రీలు మంచాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ప్రతిష్టకోల్పోయిన ఆర్. టి. సి.

("ఆంధ్రప్రభ" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 7 : "రోడ్డు రవాణాసంస్థ నష్టపోతూ దెబ్బతింటోంది. పని, సామర్థ్యము, ప్రమాణ, పరిశుభ్రతలు సరిగా పనిస్తోంది. కాని తీరా అదికూడా పనిచేయటం లేదు. మా దగ్గర కొచ్చే ప్రతి ఎం. ఎల్. ఎ. ఈ సంస్థ నంగూర్చి ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు." అని రవాణా శాఖ మంత్రి శ్రీ ఎ. వెంగళరెడ్డి మంగళవారం బస్సు డిపోలో రోడ్డు రవాణా సంస్థ ఉత్సవంలో మాట్లాడుతూ చెప్పారు. ఆయన ఇంకా ఇలా చెప్పారు.

"మాగతే ఇలా ఉంటే ఇక మామూలు ప్రజల గతి ఏంకావాలి అని నన్ను అడుగుతూ ఉంటారు. నేనైతే మాకేమీ లేదు వారికి చెబుతూనే ఉంటాను. అయితే మీ పరిస్థితి మెరుగై తీరాలి. కొందరు కండక్టరులు దురాచార లాడటమూ కూడా నాకు తెలుసు. అందువల్ల సిబ్బంది మర్యాదగా ప్రవర్తించటం, మేము వాగ్దానం చేసినంత మేరకు పనిచేయటం జరగాలి అని కోరుతున్నాను.

మొత్తం మీద పరిస్థితి అంతగా బాగుగా లేదు.

భార్యను చంపిన వ్యక్తికి జీవిత ఖైదు

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, మార్చి 6 : భార్య మృతికి కారకుడయ్యాడని ఆరోపణలు ఎదుర్కొన్న తాపు నిరంజన్ కాపు చిట్టిబాబు అనే వ్యక్తికి అదనపు జిల్లా జడ్జి 302 సెక్షన్ క్రింద యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు నిచ్చారు. జిల్లా ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి శ్రీ కె. రంగనాయకులు నిన్న తీర్పు ఇచ్చారు.

ప్రాసిక్యూషన్ కథనం : ముద్దాయి పెళ్ళయ్యాక, బంధువులు వెంకటలక్ష్మి భార్యతో కలసి, తన తమ్ముడు వద్దకు వెళ్ళినప్పుడు ఈ సంఘటన జరిగింది. ఆ సమయంలో ఆమె తోడలోని తన పొరుగిని ఇంటికెళ్ళి ఉంటున్నది. ముద్దాయి 1978 అక్టోబరు 14 వ తేదీ మధ్యాహ్నం అత్తమామల వెళ్ళి, తనతో పట్టి కాపురం చేయమనిందని ఆమెను కోరాడు. అందుకు ఆమె నిరాకరించింది. ఆ తరువాత ఆమె పొరుగరికు వచ్చాక ఇంటికి మళ్ళీ వెళ్ళడం జరిగింది. ముద్దాయి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ రోజు రాత్రి ముద్దాయి కత్తితీసుకొని మళ్ళీ తన భామరతి ఇంటికివెళ్ళి, భార్యకు పీపు కుడిభాగంలోనూ, తొమ్మిదోనూ పొడిచాడు. ఆమె తల్రిమీదుగా ఆమె రక్తం మడుగులో పడిపోయింది. ఆమెను స్థానిక ప్రభుత్వ హెడ్ క్వార్టర్సు ఆస్పత్రిలో చేర్చారు. కాని ఆమె ఆ రాత్రియే కనిపోయింది. ఆమెమరణ వాఙ్మూలాన్ని రమాదేవి చేశారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి. శ్రీరామ్మూర్తి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ప్రభుత్వంచే నియమించబడిన శ్రీ ఎ. మాణిక్యాలరావు ముద్దాయి తరపున వాదించారు.

1980 లోపుగా ప్రతి పల్లెకు బస్సులు నడపటం మీ విద్యుక్త ధర్మం."

దివి కొండయ్యచౌదరి విజ్ఞప్తి

వెనుకబడిన తరగతుల వారిలో ఐక్యత అవసరం

ఒంగోలు, మార్చి 6 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధ్యక్షతన ప్రజాతంత్రాల్లో వెనుకబడిన తరగతుల మహాసభ మొట్ట మొదటి వి. ఏం. జానియర్ కళాశాల ఆవరణలో జరిగింది. ఈ సభకధ్యక్షంగా మొట్టమొదటి సాయంత్రం ఆధ్యక్ష బహుమానగత విద్యార్థులు చేయబడింది. దీనికి అధ్యక్షత మధ్యలో సీటిపోయారు కాశా మంత్రి శ్రీ కె. వీరారెడ్డి అధ్యక్షత వహించిన పంజాబులో మాట్లాడుతూ, వెనుకబడిన తరగతులవారి సమస్యలన్నీ తీర్చింది, పరిష్కార మార్గాలు కనుగొనడానికి ఈ సభ ఏర్పాటు చేయబడింది అని తెలిపారు.

కాకినాడ పట్టణపతి శ్రీ దివి కొండయ్య చౌదరి మాట్లాడుతూ, అణచిన వర్గాల వారు తమ సమస్యలను పరిష్కరించుకోడానికి సమైక్యకావలసిన అవసరం కలదని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పురోగమించిన కారణంగా గ్రామాలలో వెనుకబడిన తరగతులవారిలో అనేకమంది ఉపాధి కోల్పోయారని అన్నారు. వీరిలో నిరుద్యోగాన్ని నివారించడానికి చేతి వృత్తులు చేసుకునే వారికి అభివృద్ధి చెందిన పద్ధతులలో శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు. దీనికి బడులు ఇతర రంగాలలో వీరికి అవకాశాలు కలిగించవచ్చునని కూడా సూచించారు.

సాంకేతిక కారణాలవల్ల రిజర్వేషనులు అమలుపరచడానికి వీలులేదు కాబట్టి, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతులవారికి పార్టీ టిక్కెట్లు యివ్వాలని మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ పద్మా వాగేశ్వరరావు కోరారు.

ఈ సభను ఏర్పాటు చేయడం ద్వారా వెనుకబడిన తరగతులవారిలో చైతన్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ప్రభుత్వం పెంపొందించగలదని శాసనసభ్యులు ప్రభావ నసేక్ శ్రీ చక్రపాణి అన్నారు.

తొలుత అప్పాన సంఘం అధ్యక్షుడైన జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పి. అగర్వాల్ సభికులకు స్వాగతం చెప్పారు.

ఉదయం జరిగిన మహాసభలో ఆరు ఉపసంఘాలు సుమారు నూరు తీర్మానాలు ఆమోదించాయి. వీటిలో ముఖ్యమైనవి:

1. 1952లో కేల్కర్ కమిషన్ చేసిన సిఫారసులు వెంటనే అమలుపరచాలి.
2. విద్యాసంస్థలలోను, ఉద్యోగాలలోను ప్రమాణాలలోను వెనుకబడిన తరగతులకు 40 శాతం కేటాయించాలి.
3. ప్రైవేట్, ప్రభుత్వరంగాలలో కమిటీల నియామకాలలో జనాభా ప్రాతిపదికన్నే కాకు ప్రాతినిధ్యం ఉండాలి.
4. పెద్దాళ్ళు, కులాలు, తెగలకు అన్ని విభాగాలు వెనుకబడిన తరగతుల వారికి మూడ కలిగించాలి.
5. పరో 20 పిల్లపాటు రిజర్వేషనుల పెడిగిస్తూ కాళ్ళాంగంలో పోటీ ఖాళ్ళాలి.
6. కాలాపాడ, జిల్లా ముఖ్య పట్టణాలలో వెనుకబడిన తరగతుల వారి, బాలికలకు పాఠశాలలు వెంకట్టాలి.
7. డిపిటేషన్ కాలాని పట్టుపట్టకుండా శేషరు కాంట్రాక్టు సొసైటీలకు రు. 5 లక్షల వరకు కేటాయించు గల పనులు యివ్వాలి.
8. ఉపాధి లభించే వరకు వెనుకబడిన తరగతికి చెందిన విద్యావంతులైన నిరుద్యోగులకు భృతి ఇవ్వాలి.
9. వెనుకబడిన తరగతులలో వృత్తి పనులు చేసుకునే వారికి పాలగు శాతం పన్నీ రేటుపై రెండు వేల రూపాయల వరకు రుణాలు మంజూరు చేయాలి.

35 వేల విలువచేసే చందనం పటివేత

బళ్ళారి, మార్చి 7: అనిపెంటి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. పెచ్. హోసూరు సర్వేక్షణలకి పోస్టేట పోలీసులు నందూరు అడవులలోని కల్లపాల్లి విభూతి ఉకుల్లి గనుల సమీపంలో ఇటీవల దాడి జరిపి రు. 35 వేల విలువ చేసే 400 కిలోల చందనం చెక్కలను స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లింగ్ చేయాలనే ఉద్దేశంతో అడవి నుండి వీటిని దొంగిలించినట్లు తెలిసింది. నేరస్థులు పరారీలో వున్నారు. పోస్టేట పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు. స్వ. వి.

లోక్‌సభలో రైలు పొగ!

న్యూఢిల్లీ, మార్చి 7 : లోక్‌సభలో పట్టుపట్టి ప్రవేశించి కొంతమంది సభ్యులకు కాసేపు ఇబ్బంది కలిగించింది.

సి. పి. ఐ సభ్యురాలు శ్రీమతి పార్వతి కృష్ణన్ రైల్వే బడ్జెట్‌పై ప్రసంగిస్తూ ఉండగా, రైల్వేశాఖ సహాయ మంత్రి శ్రీ శివనారాయణ ఈ వివరాన్ని సభాపతి దృష్టికి తీసుకొచ్చారు.

ఏసీఆర్ కండిషన్ నాళంగుండా బయటి పొగ లోపల ప్రవేశించడం వల్ల ఈ సంఘటన జరిగింది.

డిప్యూటీ స్పీకర్ శ్రీ రోజే నరహరి "ఆయాసేనేం పరవాలేదంటూ" శ్రీమతి కృష్ణన్‌నూ తమ ప్రసంగాన్ని కొనసాగిమ్మన్నారు.

ఇంతలో కాంగ్రెసు సభ్యులు శ్రీ కె.గోపాల్ అందుకొని 'అసలు రైల్వే బడ్జెట్‌పై నిర్బంధ గ్రక్కుతూ ఉండటం వల్ల పొగ రావటం సహజమే'నని చలోక్తి విసిరారు.

ఆదోనిలో క్లబ్‌పై దాడి

ఆదోని, మార్చి 7 : పట్ట నవలలోని రెండవ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకట రెడ్డి సోమవారము రాత్రి ఇక్కడి మునిసిపల్ ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్‌పై దాడిజరిపారు

ఈ దాడిలో క్లబ్‌లో పత్యులు కానివారు 100 మందికి పైగా వున్నట్లు తెలిసింది. క్లబ్ యాజమాన్యం వారు రిజిస్ట్రేషన్ లేదా యూనియన్ సరి ఫికేట్‌కాని సమర్పించ లేక పోయారు.

సవరణ

అనంతపురం మునిసిపాలిటీ టెండరు నోటీసు మార్చి 5వ తేదీన ప్రచురించిన దానిలో టెండర్లు తీసుకొనబడు తేది 15.3.79కి బదులుగా 23.3.79 అని, టెండరు డిపాజిట్టు 20000 కు బదులు 2000 అని, టెండరు షెడ్యూలు ఫారము మునిసిపల్ ఆఫీసులో 22.3.79 తేదీలోగా 15 రూ.లు చెల్లించి షెడ్యూలు ఫారము పొందవచ్చునని చదువుకొనవలయును.

మునిసిపల్ కమీషనరు,
మరియు స్పెషల్ ఆఫీసరు.

అయిస్‌కాండీ తిని ఆస్పత్రిపాలు

అహ్మదాబాదు, మార్చి 7 : విష పూరితమయిన అయిస్ కాండీలు తిని 60 మంది ఆస్పత్రిపాలయ్యారు. అందులో ఎక్కువ మంది పిల్లలే. ఆస్పత్రిలో చేరిన వారిలో ఇంకా 50 మంది చికిత్స పొందుతున్నారు.

చక్కెర వ్యాధిగ్రస్తులకు వరప్రసాదము !

బియ్యం మరియు చక్కెర నిషేధం లేదు

శ్రీ ఎస్. ఎం. కాద్రి వారి వంశపారంపర్యముగా చేస్తున్న చక్కెరవ్యాధి మందును కొన్ని మోతాదులతో రోగులు తామే అలవాటు పడి వాడుకగా ఉపయోగిస్తున్న మందులనుండి విముక్తి పొంది, వారు కోల్పోయిన శక్తిని తిరిగి పొందగలరు.

మందు చక్కెరవ్యాధికి సంబంధించిన ఇతర రోగాలనుండి రక్షణ ఇవ్వగలదని హామీగలదు.

సంప్రదించు వేళలు : ఉ. 9 నుండి మ. 1 గం. & సా. 4 గం. నుండి 6 గం.

ఎం. ఎస్. పాషా, మానేజర్.

ఎస్. ఎం. కాద్రి, డయాబిటీస్ క్లినిక్
రైల్వేస్టేషన్ దగ్గర, యాకుత్పురా,
హైదరాబాద్—500023.

(Khan & Sons)

తిరుమల—తిరుపతి దేవస్థానము తిరుపతి

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

సర్వదర్శనం పొందడంలో జరుగుతున్న ఆలస్యాన్ని తగ్గించేందుకు, అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకునేందుకు దేవస్థానంవారు మరిన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

శ్రీ వేంకటేశ్వరస్వామి సర్వదర్శనం సమయంలో యాత్రికులు దర్శనార్థం వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు అవసరమైనంత అధిక సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం చేసుకునేందుకు జరిగిన ఏర్పాటులను గురించి తెలియజేయడానికి దేవస్థానం ఆదరపడ్డుతున్నది.

అర్జిత సేవలన్నీ మధ్యాహ్నానికి సూర్యోదయ సమయానికి, మధ్యనే ఏర్పాటుచేయబడుతున్నవి. ఇందువల్ల సర్వదర్శనం ఆరంభమైన నప్పటినుంచి అర్ధరాత్రి వరకు అతి తక్కువ విరామంతో సాగేందుకు దోహదం కలుగుతుంది.

సర్వదర్శన సమయాలు

శ్రీవారి దర్శనానికి వచ్చే యాత్రికుల సంఖ్య ఎంతో పెరిగింది. సరిగ్గా ప్రతిదినం సర్వదర్శనానికి ఏర్పాటైన 14 గంటలు దాటక వేలాది యాత్రికులు 'క్యూ' షెడ్లలో శ్రీవారిదర్శనం అయిదే సమయం గంటల తరబడి నిరీక్షించవలసి వస్తున్నది.

'క్యూ' షెడ్లలో వేచి ఉండే భక్తులకు సౌకర్యం కలిగించేందుకు దేవస్థానం అనేక ఏర్పాట్లు చేసింది. అయినా సర్వదర్శనానికి వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు, ప్రతి దినం ఇంకా ఎక్కువ మంది భక్తులు శ్రీవారి దర్శనం చేసుకోనేందుకు వీలైన ప్రయత్నాలన్నీ చేయాలనే నిర్ణయించింది.

ఏటేటా ట్రస్టీలో ఉంటికొని ఆగమశాస్త్రవేత్తలు, అర్చకులు, పరిశ్యాంగార్ల సార్థ ఆలోచనలతో సర్వదర్శన సమయాన్ని క్రింది విధంగా మార్చడం జరిగింది.

ఆది, సోమ, మంగళ భువారాలు	ఉదయం 6 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకూ అలాగే (మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో... రాత్రి 8 గంటల ప్రాంతంలో నివేదనాది కార్యక్రమాలకుగాను కొంత సేపు విరామం.)
బుధవారాలు	రాత్రి 8 గంటల ప్రాంతంలో పైకార్యం నిమిత్తము కొంత సేపు విరామం తప్ప ఉదయం 8 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు.
గురువారాలు	సాయంత్రం 8 గంటల ప్రాంతంలో పూలంగి సేవకు కొంత విరామంతప్ప, ఉదయం 8 గంటల నుండి రాత్రి 12 వరకు.
శుక్రవారాలు	రాత్రి 8 గంటల సమయంలో రాత్రి కైంకర్యాలకు కొంతసేపు విరామం తప్ప ఉదయం 10—00 నుండి రాత్రి 12 గంటల వరకు.

నిత్య సేవల కాలాలు

సుప్రభాతం (అన్ని రోజులు)	ఉదయం 3 గంటల నుంచి 3—30 గంటల వరకూ (అనుమతిలేదు)
నిత్యహారతి సేవ "	ఉదయం 3—30 ప్రత్యేక దర్శనం. టిక్కెట్టు (టిక్కెట్టుకి 25 రూపాయలు)
తోమాలసేవ (శుక్రవారాలు తప్ప అన్ని రోజులు)	ఉదయం 4—30 (అనంతరోత్సవం) టిక్కెట్టు కలవారికి మాత్రము.
అర్చన (అన్ని రోజులు)	ఉదయం 5 గం. లకు
సర్వదర్శనం (ఆది, సోమ, మంగళ, భువారాలు)	ఉదయం 6 నుండి అర్ధ రాత్రి 12 వరకు. మధ్యాహ్నం 12—30, సాయంకాలము 8 గంటల ప్రాంతాలలో కొంతసేపు విరామం (సర్వదర్శనం ఉచితం, 25 రూ. టిక్కెట్టు గల వారిని కూడా అనుమతిస్తారు)

సహస్రకలశాభిషేకం (బుధవారం)

	ఉ. 6 గంటల నుండి 8 గంటల వరకు	అర్జిత సేవ
సర్వదర్శనం "	ఉ. 8 గంటలనుండి అర్ధరాత్రి 12 గంటల వరకు రాత్రి 8 గంటల ప్రాంతంలో కార్యక్రమాలకు గాను కొంత సేపు విరామం.	సర్వ దర్శనం ఉచితం రూ. 25 కలవారిని కూడా అనుమతించబడును.
తిరుప్పావడా (గురువారం) సర్వదర్శనం "	ఉ. 6 నుండి 8 గంటల వరకు	అర్జిత సేవ
	ఉ. 8 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు (సాయంకాలము 8 గంటల వేళ కొంత సేపు పూలంగి సేవకు గాను విరామం).	సర్వదర్శనం ఉచితము. విరితోబాటు రు. 25 టిక్కెట్టు కలవారిని అనుమతిస్తారు.
అభిషేకం (శుక్రవారము అలంకారం; తోమాలసేవ అర్చన; విశేష సర్వదర్శనం (శుక్రవారం)	ఉ. 6 గంటల నుండి 8 గంటల వరకు	అర్జిత సేవ
	ఉ. 8 గం.ల నుండి 10 గం.ల వరకు	అనుమతిలేదు.
	ఉ. 10 గం.ల నుండి అర్ధరాత్రి 12 గం.ల వరకు (రాత్రి కైంకర్యాలకుగాను అర్ధ గంట విరామముతో)	సర్వదర్శనం ఉచితము. రు. 25 వారిని కూడా అనుమతిస్తారు.

వికాంతసేవ (అన్నిరోజులలో) రాత్రి 12 గంటలకు.

కళ్యాణోత్సవం (ముందుగా ప్రకటించిన పర్వదినాలలో తప్ప అన్ని దినాలలో) మధ్యాహ్నం 12 గంటలకు.

అనంతరణోత్సవం టిక్కెట్ కలవారిని మాత్రం అనుమతించబడును.

అర్జిత సేవ

మిగిలిన అర్జిత ఉత్సవాల సమయాలలో ఎలాంటి మార్పులేదు.

క్యూ మందిరాలలో యాత్రికులకు సదుపాయాలు

1. పాలకుడ్యం : పెలుతురు, గాలి గల ఈ భవనాలలో పైన పంకాలు (ఫేనులు) ఏర్పాటు చేయబడినవి.
2. భవనాలలోపల కాఫీ బోర్డు వారిచే ఫలహారాది సదుపాయం.
3. సరసమైన ధరలకు ఆహార పిట్టాల విక్రయము.
4. ఆంధ్రప్రదేశ్ పాల సరఫరా కేంద్రం వారిచే స్వచ్ఛమైన పాల అమ్మకం.
5. దేవస్థానం వారి చిత్రపటాలు, గ్రంథాల అమ్మకము.
6. క్యూ లైన్లలో పైతం మరుగు దొడ్డి సౌకర్యాలు.
7. క్లోజ్డ్ సర్క్యూట్ టెలివిజన్ కార్యక్రమాలు
8. భక్తిరస కార్యక్రమాలు, కబీరీల ప్రసారము
9. అర్జత కలిగిన వైద్యునితో చికిత్సాలయం.
10. భక్తులు శ్రీవారి దర్శనానికి వెడుతూ తమ సామాన్లను మోసుకుని పోవలసినదుకు లేకుండా సామాను భద్రపరచుకొనే గది, క్యూ భవనాలలోకి పోయే ద్వారం ముందు, పాదరక్షలు భద్రపరచుకొనే సౌకర్యం.
11. దళారులు, లాలూచీదారు ఆక్రమాలను నిరోధించడం, యాత్రికుల ఫిర్యాదులు విచారించడం కోసం మహాద్వారం వద్ద పేష్కారు హోదాలో ప్రత్యేకాధికారి.
12. క్యూ భవనాలలో యాత్రికుల సౌకర్యాలు చూడడానికి పేష్కారు హోదాలో ఒక ప్రత్యేకాధికారి.

రు. 4 టిక్కెట్టు గల తోమాల సేవానంతర అర్చనానంతర, పూలంగి సేవానంతర, వికాంత సేవానంతర దర్శనాలను నిలిపివేయటం జరిగింది.

రు. 200 చెల్లించి అనంతరోత్సవ టిక్కెట్ల మీద 5 గురికి బదులు ఇద్దరికి మాత్రం తోమాల, అర్చన, వికాంత సేవలకు అనుమతించటం జరుగుతుంది. 10 సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లలకు ఉచితంగా తీసికెళ్లవచ్చును.

ప్రత్యేక దర్శనం - టిక్కట్ల అమ్మకం

ఆరోగ్యం తదితర కారణాల వల్ల క్యూలలో నిలచి సర్వదర్శనం పొందే అవకాశం లేనివారికోసం 25 రూపాయల టిక్కెట్టు మీద ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయబడింది. ఇంతవరకు ఈ టిక్కెట్లు తిరుమలలో శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న విజయా బ్యాంకు కౌంటరులో అమ్మబడుతుండేవి. కాని 1979 మార్చి 1వ తేదీ నుండి ఈ టిక్కెట్లు దేశమంతటాగల ఆంధ్రా బ్యాంకు శాఖలలో అమ్మబడతాయని తెలియజేయటానికి సంతోషిస్తున్నాము. ఈ టిక్కెట్టున్న వ్యక్తి సర్వదర్శన సమయములో ఎప్పుడైనా మహాద్వారం వద్ద క్యూలో చేరి అతి తక్కువ వ్యవధిలో దర్శనం చేసుకోవచ్చు.

కాలి బాటన తిరుమల కొండకు వెళ్ళేవారికి సదుపాయాలు

కాలినడక యాత్రికులు మొక్కుబడిపింద పడిని కొండకు వెడతారు. వారికోసం ఈ క్రింది సౌకర్యాలు కలిగించటం జరిగినది.

1. వారి సామానులు ఉచితముగా తిరుమల చేర్చబడతాయి. యాత్రికులు సత్రంలో కాని లేదా అలిపిరి వద్ద గాని తమ సామానులు అప్పగించవచ్చు. అక్కడ రసీదు (టోకెన్) తీసికొని కొండమీద సెంట్రల్ రిసెప్షన్ కార్యాలయం వద్ద ఆ రసీదును చూపి వారి సామాన్లను పొందవచ్చు.
2. యాత్రికులను కుష్టులు దొంగలు వారి నుండి కాపాడేందుకు దారి పొడుగునా రాత్రింబవళ్ళు పోలీసు గస్తీ ఏర్పాటుచేయబడింది.
3. త్రోవ పొడుగునా మంచినీటి సౌకర్యం కలుగజేయబడింది.
4. రాత్రి సమయాలలోనూ తెల్లవారు ఝామున కొండ ఎక్కేవారి కోసం జాగా వెలుగునిచ్చే విద్యుద్దీపాలు ఏర్పాటుచేయడం జరిగినది.
5. దారిలో ప్రథమ చికిత్స సదుపాయాలు గల వైద్యాలయము.
6. యాత్రికులకు అవసరమైన అన్నివిధములైన సమాచారాన్ని వివిధ భాషలలో అందించే సమాచార కేంద్రం సెంట్రల్ రిసెప్షన్ ఆఫీసులో ఏర్పాటు.
7. తిరుమలలో కుటీరాల నుండి ఆలయానికి బస్సొందు వగైరా ప్రదేశాలకు తరాణా సదుపాయం.
8. ప్రత్యేకపు కుటీరాలలోని సౌకర్యాలన్నీ అంజనాద్రి, శేషాద్రి, తుంబురుట్టు కుటీరాలలో కూడా కలుగజేయబడుతున్నాయి.

రా. సా. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఎ. ఎస్.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
తిరుమల-తిరుపతి దేవస్థానము, తిరుపతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల విభాగము - రహదారులు - భవనముల శాఖ

పోస్ట్ నెంబరు: 863. తంతి:— సూపరింటెండెంట్ — రోడ్సు బిల్డింగ్

సూపరింటెండింగ్ ఇంజనీయరు,
రహదార్లు భవనముల శాఖవారి కార్యాలయము, కర్నూలు.

బిడ్ టెండరు నోటీసు నెం. 29/78-79 తేది 26-2-79

ఈ దిగువ కనబరచిన పనులకు "లమ్‌సమ్" కంట్రాక్టు పద్ధతిపైన సూపరింటెండింగ్ ఇంజనీయరు, రహదార్లు భవనముల శాఖ "బి" క్యాంపు కర్నూలు వారిచే సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రజాపనులశాఖలో తదనుగుణమయిన తరగతులలో నమోదు చేయించుకొనబడిన కాంట్రాక్టర్లు మరియు పేరుపొందిన కంపెనీల వద్దనుండి, క్రింద 8 వ కాలములో కనబరచిన కంట్రాక్టర్ల నుండి 10—4—79వ తారీఖున సాయంత్రము 3.00 గంటలవరకు (హిందూదేశ కాలమానము ప్రకారము) తీసుకొనబడును. అదే రోజున 3—30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీయరువారిచేగాని, వారి అనుమతిపొందిన వారిచేతగాని తెరువబడును.

1. టెండరు షెడ్యూల్సు కొరకు వంపనున్న దరఖాస్తులను 6వ కాలములో ఉదహరించిన ఆయా పనులకు సంబంధించిన పైకము టెండరు షెడ్యూళ్ల కొరకుగాను 5వ కాలములో కనబరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు వారిఖాతాకు "882 (ప్రజాపనుల రెవిన్యు III అదర్ రిసిప్టు)" జమలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ట్రెజరీలో జమకట్టి నదరు చలాను వారి దరఖాస్తులతో తప్పక జతపరచ వలయును. "బాల్‌డిపాజిట్లు" గాని మరియు యితరమైన డిపాజిట్లుగాని అంగీకరించబడవు. ఏ పరిస్థితులలోను ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూల్సు పైకము వాపసు చేయబడదు.

2. పైనపేర్కొనిన రీతిగా దరఖాస్తులు టెండరు షెడ్యూల్సు కొరకు గాను 31—3—79వ తారీఖున సాయంత్రము 5.00 గంటల వరకూ స్వీకరించబడును. అటుపై తరువాత వచ్చిన దరఖాస్తులు గమనింపబడవు.

3. అర్హత గల దరఖాస్తుదారులకు 2—4—79వ తారీకునుండి 4—4—79వ తారీకు వరకు ఆఫీసు పనిచేయు కాలములో టెండరు షెడ్యూలు యివ్వబడును. టెండరుషెడ్యూల్సు పోస్టులో ఎట్టి పరిస్థితులలోను పంపబడవు.

4. (3)వ కాలములో కనబరచిన ప్రథమ ధరావత్తు సొమ్ము "843 సివిల్ డిపాజిట్సు—1 రెవిన్యూ డిపాజిట్స్"కు ఆయా పనుల కెదురుగా 5వ కాలములో పైన ఉదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు వార

ఓంకార్ పై దాడి: సి. ఐ. డి. దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 7

శాసన సభ్యుల రక్షణకు వీలైనంత అధికంగా పోలీస్ బందోబస్తు చేయబడుతుందని ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి చెప్పడం జరిగింది.

శాసనసభలో బుధవారంనాడు శ్రీయుతులు సి. హెచ్. రాజేశ్వరరావు, భాటం శ్రీరామమూర్తి ప్రభృతులు సభా నిబంధనలలోని 329 వ నిబంధనక్రింద మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ ఎం. వోంకార్ పై ఈ నెల 5 వ తేదీ రాత్రి జరిగిన బాంబు దాడి విషయాన్ని ప్రస్తావించగా ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

ఈ సంఘటనకు సంబంధించిన కొందరు వ్యక్తులు వరంగల్‌లో ఉన్నట్లు విచారణలో తెలిసిందనీ, మిగతా విచారణ కొనసాగుతోందనీ, ఈ సంఘటనపై విచారణను సి.ఐ.డి. విభాగానికి అప్పగించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ సంఘటన చాలా దురదృష్ట కరమైనదిగా తాము భావిస్తున్నామని ముఖ్యమంత్రి చెబుతూ, ఆ సంఘటన జరిగినట్లు తమకు తెలియగానే శ్రీ వోంకార్‌గారిని తాము చూచి వచ్చామని అన్నారు. శ్రీ వోంకార్ సురక్షితంగా ఉన్నందుకు ముఖ్యమంత్రి ఆయనను అభినందించారు.

అంతకుముందు కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు ప్రసంగిస్తూ, రాజకీయ కక్షలతో శ్రీ వోంకార్ పై జరిగిన దాడి ప్రజాస్వామ్యంలో ఎవరూ సహించరానిదనీ, దానిని తమపక్షం ఖండిస్తోందనీ అన్నారు. రాష్ట్రంలో ఇలాంటి అరాచక శక్తులు ధైర్యం వస్తోందనీ, దలంటి వాతావరణం రావడానికి అవకాశం కల్పిస్తున్న వాస్తవ పరిస్థితులు ఏమిటని ఆయన ప్రశ్నిస్తూ, దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. దేనిని అత్యంత తీవ్రమైన సమస్యగా తీసుకొని, భవిష్యత్‌లో ఇలాంటివి జరక్కుండా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ భాటం శ్రీరామమూర్తి మాట్లాడుతూ, ఈ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇటీవల శాసన సభ్యులకు అతిథి గృహాల్లోనే అతిథి సత్కారాలు బాగా జరిగిపోతున్నాయని వ్యంగ్యంగా అన్నారు. ఇటీవల శాసనసభ్యుడు శ్రీ శేషయనరెడ్డి పై జరిగిన హత్యా ప్రయత్నాన్ని, మొన్న శ్రీ వోంకార్ పై జరిగిన దాడిని ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే శాసన సభ్యులకు రక్షణ లేకుండా పోయిందనీ, శాంతి భద్రతలు ఎంత దిగజారిపోయామో ఆలోచించుకోవాలని శ్రీ శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

ఇండిపెండెంట్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అళ్వార్‌దాస్ మాట్లాడుతూ, ఈ సంఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. శాసన సభ్యుల పనితీరు గృహాల్లో రాత్రింబవళ్లు తగిన బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని కోరారు.

ఈ దశలో శ్రీ భాటం శ్రీరామమూర్తి లేవి హోం శాఖామంత్రి శ్రీ ఎం. ఎం. పాషిం సభలో నిద్ర పోతున్నారని సభాధ్యక్షస్థానంలో

(4 వ పేజీ చూడుడు)

విద్యార్థుల హెచ్చరిక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 7

జాతీయ విద్యార్థి సంఘం, వివిధ విద్యార్థి సంఘాల కార్యవర్గం సోమవారం గాంధి భవనములో సమావేశమై హాజరుల్లు తగ్గించడానికి ప్రభుత్వము తక్షణమే చర్య తీసుకోవాలనీ, లేకపోతే ప్రత్యక్ష చర్యకు పూనుకోవలసి ఉంటుందనీ హెచ్చరిక చేస్తూ తీర్మానించారు. విద్యార్థుల సమస్యలన్నీ మార్చి 20 లోపల పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశానికి విద్యార్థి సంఘ అధ్యక్షులు మహమ్మద్ జలీల్ పాషా, అధ్యక్షత వహించారు. 300 పైగా రాష్ట్రంలో అన్ని ప్రాంతాలనుంచి ప్రతినిధులు హాజరైనారు. వారి అధ్యక్షతన విద్యార్థి సంక్షేమ సంఘం ఒకటిఏర్పాటు అయినది. కార్యవర్గాన్ని ఎన్నుకునే అధికారం ఆయనకే ఇచ్చారు. చర్చల్లో శ్రీ స్వామి నాయుడు, శ్రీ చంద్ర శేఖర్, శ్రీ ఎల్. వి. ఎస్. ఆర్. కె. ప్రసాద్, శ్రీ పి. చంద్ర శేఖర్, శ్రీ పి. ఆర్. దేవానంద్ శ్రీ ఇ. మహేందర్, శ్రీ అవిర్‌సేన్, శ్రీలజపతి రాయ్ గుప్త, శ్రీ అమృత రెడ్డి, కుమారి లలిత, కుమారి సుధ, కుమారి శ్రీలత, శ్రీ బసంత కుమార్, శ్రీ పి. ఆనంద, శ్రీ బుచ్చి రెడ్డి, శ్రీ నర్సింగరావు, శ్రీ ముబ్బర్, శ్రీ రాజామెయినుద్దీన్, శ్రీజాన్సన్, శ్రీ వి. వి. రామప్రసాద్ ప్రభృతులు పాల్గొన్నారు.

సహకార చక్కెర మిల్లులకు తాత్కాలిక ఋణాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 7

సహకారరంగంలోని చక్కెర కర్మాగారాలకు స్వంత నిధుల నుండి తాత్కాలిక ఋణం మంజూరుచేసే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు చక్కెర పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ కె. బి. నరసప్ప తెలియజేశారు.

శ్రీ డి. మల్లిఖార్జునరావు అడిగిన ప్రశ్నకు శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి సమాధాన మిస్తూ, సహకారరంగంలో నందాల్ కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, కోవూరు కోఆపరేటివ్ షుగర్ ఫాక్టరీ లిమిటెడ్, శ్రీ హనుమాన్ కో ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, హనుమకొండ జంక్షన్, పాలేరు కో ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, అన్నపూర్ణ కో ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, తెనాలి, నాగార్జున కో ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్, గురజాలల్లో చక్కెర కర్మాగారాలను ప్రారంభించాలను కొంటున్నట్లు చెప్పారు.

చక్కెర కంట్రోలు తీసివేయడానికి పూర్వమే నందాల్, కోవూరు చక్కెర కర్మాగారాలకు ఆర్థిక సంస్థలు ఋణం మంజూరు చేశాయనీ, చక్కెర కంట్రోలు తీసివేసిన పిదప పూర్వపు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు వర్తించనీ, అందుచేత మిగతా నాలుగు చక్కెర కర్మాగారాలకు గడువు ఋణాల మంజూరు చేసే నిమిత్తం భారత ప్రభుత్వం ప్రకటించే కొత్త ప్రోత్సాహాలకై వేచి చూడడం జరుగుతోందని మంత్రి చెప్పారు.

ఈ లోటును భర్తీ చేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి ఆర్థిక సహాయం పొందడానికి కృషి చేస్తోందని మంత్రి చెప్పారు. కొత్త ప్రోత్సాహకాలను పరిశీలించే ప్రకటిస్తే వలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతోందని మంత్రి చెప్పారు.

సీజన్ టికెట్ల ఛార్జీల హెచ్చింపు పునఃపరిశీలనకు అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 7:

రైల్వేబడ్జెట్‌పై చర్చలో లోక్‌సభలో పలువురుసభ్యులు తమ సంతృప్తి వెల్లడించారు. నగరాలలో తిరిగే రైళ్లలో ప్రయాణికుల సీజన్ టికెట్ ఛార్జీల హెచ్చింపు వారిని దెబ్బతీస్తుందనీ, కనుక ప్రభుత్వం ఈ విషయం పునఃపరిశీలించాలని కోరారు. 12 గంటలపాటు సాగిన ఈ చర్చలో సభ్యులు రైల్వేలలో దొంగతనాలు నివారించాలనీ, రైల్వేరక్షకదళాన్ని పెంచాలనీ, సామాన్య ప్రయాణికులకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

శ్రీ హరికేశ్ బహదూర్ (బ) గతఏడాది కాలంలో రైల్వేల నిర్వహణ బాగున్నదని చెప్పారు. పెద్ద ప్రమాదాలేవీ సంభవించలేదని రైళ్లలో నేరాలు తగ్గిపోయాయని అన్నారు. వ్యవసాయ ప్రయోజనాలకుగాను క్రొత్త మార్గాల నిర్మాణ ప్రతిపాదనలను పెట్టారు. రైల్వేసిబ్బందికి జీతాలు చెల్లించాలని కోరారు. శ్రీ నిహార్‌లస్కర్ (కాం—ఇం) చర్చ ప్రారంభిస్తూ వృదాభర్చు నివారించాలనీ రాడికోతలు పూర్తి లనీ, దొంగతనాలు వీలయింత తగ్గేట్లు చూడాలనీ సూచించారు. తోడుదొంగలు సీటిలో వ్యాపించివున్నట్లు ఆరోపించారు. రైల్వేబడ్జెటు మూలంగా ఈ రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ దెబ్బతినగలదని అన్నారు.

'మిధాని' అభివృద్ధికి సౌకర్యాలు: కేంద్ర మంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, పటర్చి 7:

నగరంలోని ప్రభుత్వ రంగసంస్థ మిధాతు (మిగాకు మిధాని) త్వరలో ఉత్పత్తి ప్రారంభించడానికి వీలుగా విద్యుచ్ఛక్తి నీరు ఇతర ప్రాథమిక సౌకర్యాలు ముందుగా కూడా సక్రమంగా సరఫరా అయేటట్లు చూడాలని రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ షేర్‌సింగ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మిధాని ఏర్పాటు చేసిన ఒక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, మిధానికి అపారమైన జల, విద్యుచ్ఛక్తి సరఫరా అవసరమనీ, ఇందులో ఏమాత్రం లోటు రావడం కుదరదని శ్రీ షేర్ సింగ్ అన్నారు.

దేశీయ పరిశ్రమలకు అవసరమైన టంగ్‌స్టన్, మోలిబెండం లోహాలను మిధాని ఉత్పత్తి చేస్తుంది.

పశువుల వ్యాధి నిరోధక మందుల కర్మాగారం

పానాది, మార్చి 7

భారత పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ దేశంలో రు. 16 కోట్ల వ్యయంతో పశువుల వ్యాధి నిరోధక మందులను తయారు చేసే ఒక ఫాక్టరీని స్థాపించే యోచనలో వున్నట్లు తెలుస్తున్నది.

ఈ ఫాక్టరీలో వార్షికంగా రు. 4 కోట్ల మేరకు మందులు ఉత్పత్తి కాగలవని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవాలలో ఈ ఫాక్టరీ స్థాపనకై స్థల సేకరణకు ప్రతిపాదనలు కలవు.

సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జి. ఎన్. జాలా కేంద్రపాలిత ప్రాంతమైన గోవాలో ఇటీవల పర్యటించారు. పశుసంవర్ధకశాఖను సందర్శించారు.

కారు ప్రమాదంలో వృద్ధునికి గాయాలు

హైదరాబాదు, మార్చి 7

నేటి మధ్యాహ్నం 1—35 గంటల ప్రాంతంలో పోలీసు కంట్రోలు రూముకు సుమారు రెండు వందల గజాల దూరంలో, ఆకాశవాణికి ఎదురుగా ఒక డాక్టోలెట్ కలర్ కారు సుమారు 80 ఏండ్ల వృద్ధుని గుద్దివేసింది. డ్రయివరు కారు ఆపకుండా అతివేగంగా కొంచెము ముందుకు వచ్చి ఆ ప్రక్కన ఎడమ చేతివైపు వున్న రోడ్డులో వెళ్లిపోయాడు.

ఈ ప్రమాదంలో నడి నడి రోడ్డు మీద వెల్లకిల్లా పడిపోయిన ఆ వృద్ధునికి ఒక చేయి మణికటు వద్ద విరిగింది. ఒక కాలు కూడా విరిగింది.

పోలీసు కంట్రోలు రూము వైపు వచ్చే అన్నులు తదితర నామాలు కొద్దిసేపు ఆగిపోయాయి.

అక్కడ చేరిన జనం ఆ మాదుసలివి ఆ ప్రక్కనే సేఫ్‌మెంటు పై పరుండబెట్టారు.

మిలటరీ విమానం కూలి పైలట్ మృతి

మిద్నాపూర్, మార్చి 7

కర్నైకుందా వైమానిక విమాన స్థావరం నుంచి బయలుదేరిన మిలటరీ జెట్ విమానం పింగళి పోలీసు సేషన్ పరిధిలోని ఒక గ్రామంలో కూలిపోయినట్లు ఖరగ్‌పూర్ ఆయుధ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎన్. పి. అగర్వాల్ తెలిపారు. పైలట్ చనిపోయాడు.

పశ్చిమాసియా యాత్ర: కార్టర్ ఆశాభావం

వాషింగ్టన్ మార్చి 7

పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు దోహదం, స్వయంగా ఆ ప్రాంత దేశాలకు వెళ్లాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ కార్టర్ నిర్ణయించుకోవడానికి స్వంత రాజకీయపరమైన కారణాలు కూడా ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ కార్టర్ ప్రస్తుతం అమెరికాలో ప్రజాభిప్రాయం అనుకూలంగా లేదు. ఈజిప్టు — ఇజ్రాయెల్ మధ్య శాంతి ఒప్పందం కుదుర్చగలిగితే ఆయన పలుకుబడి తిరిగి పుంజుకోవచ్చు. ఇరాన్ షా పతనంతో అంతర్జాతీయంగా అమెరికా ప్రభావం తగ్గిపోయిందనే భావం ఒకటి ప్రస్తుతం ప్రబలి ఉన్నది. శ్రీ కార్టర్ తమ ప్రయత్నంలో విజయం సాధిస్తే, ఈ భావాన్ని కూడా కొంత నివారించగలుగుతారు.

ఈజిప్టు — ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదర్చడంలో విఫలమైతే, రాజకీయంగా తీవ్ర వ్యతిరేక పరిణామాలను ఎదుర్కొనవలసి వుంటుందని సలహాదారులు చెప్పిన వినకుండా శ్రీ కార్టర్ ఈ ప్రయటనానికి పూనుకున్నారు.

'హడ్కో' ఋణంతో దుర్బల, తక్కువ ఆదాయవర్గాలకు రాష్ట్రంలో 1502 ఇండ్లు

హైదరాబాదు, బాపట్ల, మచిలీపట్నంలలో 3 పథకాల అమలు

న్యూఢిల్లీ, మార్చి 7:

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక ఒరిస్సా, మహారాష్ట్ర, పంజాబ్‌లలోని స్థానిక సంస్థలు రు. 24 కోట్ల 90 లక్షలు ఖర్చుచేసి 35 గృహనిర్మాణ పథకాలు చేపట్టాయని, ఈ మొత్తంలో 'హడ్కో' ఇస్తున్న రు. 19 కోట్లు ఋణం కూడా చేరి వున్నదనీ హడ్కో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేయబడింది.

"ఈ పథకాల అమలు పూర్తి కాగానే 17450 ఇండ్లు నిర్మాణమవుతాయి. 192 నివాసేతర భవనాలు కూడా నిర్మాణం కాగలవు. 1840 స్థలాలు అభివృద్ధి చేయబడతాయి. హైదరాబాదు, బాపట్ల, మచిలీపట్టణం, సూరత్, బరోడ, రాజకోట, అహమ్మదాబాద్, హుబ్లీ— ధార్వాడ్, మైసూరు, సోలాపూరు, పూరి, లూడియానా నగరాలు ఈ పథకాలు క్రిందకు వస్తాయి. మంజూరయిన నివాసాలలో 95 శాతం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, తక్కువ ఆదాయ వర్గాలకు కేటాయించబడుతున్నాయి.

"ఈ క్రొత్త పథకాలలో మూడు ఆంధ్రప్రదేశ్‌లోనివే. తద్వారా 1502 నివాస నివాసాలు నిర్మాణమవుతాయి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారి నివాసాలకు రు. 6877 తక్కువ ఆదాయ వర్గాల నివాసాలకు రు. 14279 చొప్పున సగటున ఖర్చు కాగలదని లెక్క వేయబడింది. ఇది హడ్కో నిర్ణయించిన రు. 8000 మరియు రు. 18,000 గరిష్ఠ పరిమితులకు లోబడే వున్నది.

కన్యాత్వ పరీక్ష: బ్రిటిష్ హోం మంత్రి సమర్థన

లండన్, ఫిబ్రవరి 7

హీత్రూ విమానాశ్రయంలో కొన్నాళ్ల క్రితం ఒక భారతీయ మహిళా టీచర్‌ను కన్యాత్వ పరీక్షకు గురి చేయడంవంటి సంఘటనలు పూర్వం ఎప్పుడు జరగలేదని బ్రిటిష్ హోంశాఖ మంత్రి శ్రీ మెర్లిన్ రీస్ చెప్పారు. విదేశీయుల పట్ల సంబంధించి ఉన్న నిబంధనలు అమలులో జాతి వివక్షత చూపడం లేదని కూడా ఆయన అన్నారు.

శ్రీ రీస్ ప్రకటన భారత విదేశాంగమంత్రి శ్రీ వాజ్‌పేయి పార్లమెంటులో ఈ విషయంపై చేసిన ప్రకటనకు విరుద్ధంగా ఉన్నవి. కొన్నేళ్లుగా ఇలాంటి కన్యత్వ పరీక్షలకు కొందరిపై కూడా జరిగాయని శ్రీ వాజ్‌పేయి చెప్పారు.

బ్రిటన్‌లో జాతి వివక్షత నిరోధానికి నియమింపబడిన కమిషన్ అధ్యక్షుడు శ్రీ డేవిడ్ లేస్ లేఖకు శ్రీ రీస్ ఆయనకు జవాబుదారూ, బ్రిటన్‌లో స్థిరపడాలనే కోరిక ప్రజలంగా ఉన్న దేశం ప్రజలు దేశంలో ప్రవేశించకోరినపుడు వారి విషయంలో అనుమానాలు ఏర్పడడం, దర్యాప్తు జరపడం సహజమని సమర్థించుకున్నారు.

ఐక్యరాజ్యసమితి మానవ హక్కులసంఘం, వారు అనుమానాలుపాలుకావడంపట ఆందోళన నెలకొన్నది.

భారత ప్రతినిధివర్గం ఫిర్యాదుపై ఈ అంశాన్ని మానవ హక్కుల సంఘం పరిశీలించింది. కన్యత్వ పరీక్ష సంఘటన గురించి భారత ప్రభుత్వం ఇరా ఫిర్యాదు చేసినందుకు బ్రిటిష్ ప్రతినిధివర్గం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉభయ దేశాల ప్రతినిధి వర్గాల మధ్య సత్సంబంధాలు కూడా ఇందువల్ల చెడిపోయాయి.

ఏడాదిలో 266 మంది హరిజన గిరిజనుల హత్య

భోపాల్, మార్చి 7:

1978 జనవరి 1 నుండి 1979 జనవరి 20 వ తేదీలోగా మధ్యప్రదేశ్‌లో 111 మంది హరిజనులు, 155 మంది అదివాసీలు హత్య చేయబడ్డారని హోంశాఖ మంత్రి శ్రీ పి. ఎస్. త్రిపాఠి విధాన సభలో చెప్పారు.

అదేకాలంలో 115 మంది హరిజన స్త్రీలను, 116 మంది ఆదివాసీ స్త్రీలను మానభంగం చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

ఏడుజిల్లాలలో రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)
హైదరాబాదు, మార్చి 7:

ఏడు జిల్లాల కలెక్టర్ల వద్ద రైతులకు పంపిణీనిమిత్తం 1,71,632 పాస్‌పుస్తకాలు వున్నట్లు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి తెలియజేశారు.

శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వి. శివరామకృష్ణారావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఇప్పటి వరకు 24 లక్షల పాస్ పుస్తకాలు పంపిణీ చేయబడినట్లు చెప్పారు.

కృష్ణా జిల్లా కలెక్టర్ వద్ద 27,296 గుంటూరు జిల్లా కలెక్టర్‌వద్ద 91,956 అనంతపురం జిల్లా కలెక్టర్ వద్ద 2,981, వరంగల్ కలెక్టర్ వద్ద 1,182 నల్గొండ కలెక్టర్ దగ్గర 14,485 నిజామాబాదు కలెక్టర్ దగ్గర 33,074, హైదరాబాద్ కలెక్టర్ వద్ద 658 పాస్ పుస్తకాలు పంపినట్లు, శ్రీ జనార్దన రెడ్డి వివరించారు.

మరో 20 లక్షల పాస్ పుస్తకాలు, ముద్రణలో ఉన్నాయనీ, ముద్రణ పూర్తి అయిన వెంటనే పట్టాదార్లకు జారీచేయబడతాయని మంత్రి చెప్పారు.

పోలవరం ప్రాజెక్టు: సి. డబ్ల్యు. సి. పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 4:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పంపిన రు. 298. 5 కోట్లు ఖర్చుకాగల పోలవరం ప్రాజెక్టు మొదటిదశ నివేదిక 1978 డిశంబరులో అందిందనీ, ఆ నివేదికను కేంద్ర జల సంఘం డైరెక్టరేట్లు, యితర ఏజన్సీయని పరిశీలిస్తున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ బర్నాలా, రాజ్యసభలో శ్రీ బి. సత్యనారాయణ రెడ్డికి వ్రాత మూలకంగా ఇచ్చిన సమాధానంలో తెలియ జేశారు.

ఈ దశలో ఈ ప్రాజెక్టు కు అనుమతి యివ్వడానికి ఎంత వ్యవధి పడుతుందో సూచించడం సాధ్యం కాదన్నారు.

ప్రాజెక్టు నిర్మాణానికి 4 ఏండ్లు పడుతుందని, దీనివల్ల 1.89 లక్షం హెక్టార్లకు నీటిపారుదల సౌకర్యం కలుగుతుందని శ్రీ బర్నాలా చెప్పారు.

కొత్తరకం చేప 'అపొగన్ ఆంధరె'

విశాఖపట్నం, మార్చి 7

మత్స్యశాస్త్రానికి ఇంతకుపూర్వం తెలియని ఒక కొత్తరకం చేపను ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరైన్ సైన్సు శాఖాధిపతి ప్రొఫెసర్ ఎస్. దత్ కనుగొన్నారు.

ఈ కొత్తరకం చేపకు "అపొగనఆంధరె" అని పేరిడినట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి తెలిపారు. ఈ చేపను గురించి ప్రపంచంలోని ప్రముఖ జూలాజికల్ జర్నల్స్‌లో ఒకటైన లండనకు చెందిన 'నేచురల్ హిస్టరీ' లో శాస్త్రీయ వ్యాసాన్ని ప్రచురించటానికి అనుమతి లభించింది

యు.పి.కి మరో ఉపముఖ్యమంత్రి: 'పాండే తిరుగుబాటు' హెచ్చరిక

లక్నో, మార్చి 7

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బనార్సీదాస్ జె. ఎల్. పి లోని సి ఎల్. డి. వర్గానికి చెందిన శ్రీ నారాయణసింగ్‌ని రెండవ ఉప ముఖ్యమంత్రిగా నియమించారు.

అసమ్మతివర్గం పక్షం వహించి వుండిన బి. ఎల్. డి. నాయకులు శ్రీ సత్యప్రకాష్ మాలవీయాను, శ్రీ హెచ్. శ్రీ వాస్తవ కేబినెట్ మంత్రులుగా శ్రీ దాస్ తీసుకున్నారు. వారిద్దరు నేటి మధ్యాహ్నము ప్రమాణస్వీకారం చేశారు.

పటలే ముఖ్యమంత్రి శ్రీ రామ్ నరేష్ యాదవ్‌ను ప్రథమ ఉపముఖ్య మంత్రిగా నిన్ననే నియమించారు.

తమ మంత్రివర్గంలోనికి మరో 18 మందిని చేర్చుకోవడానికి దారి తీసిన పరిస్థితులు గురించి జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కు తెలియజేసినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బనారసీదాస్ చెప్పారు.

మంగళవారం రాత్రి, నేటి ఉదయం రెండు సార్లు శ్రీ చంద్రశేఖర్‌తో శ్రీ బనారసీదాస్ చర్చలు జరిపారు. పార్టీ అధ్యక్షుని భావాలను వెల్లడించటానికి శ్రీ దాస్ నిరాకరించారు.

శ్రీ చంద్రశేఖర్ మీకేమి చెప్పారు అని అడుగగా ఆయన్నే అడగండి", అని యు.పి. ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు.

నేటి ఉదయం ఉప ప్రధానమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌తో శ్రీ బనారసీదాస్ చర్చలు కొనసాగించారు. సురోక ఉప ప్రధానమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తోను, పెట్రోలియమ్ శాఖమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగునతో కూడా ఆయన మాట్లాడారు. తాము ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కలుసుకోలేదని ముఖ్యమంత్రి అన్నారు.

వాస్తవం చేసినట్లుగా విస్తృత ప్రాతిపదికపై తన మంత్రివర్గాన్ని రూపొందించటానికి ప్రయత్నించినట్లు ఆయన చెప్పారు.

వెనుకటి జనసంగ్‌కు చెందిన అభ్యర్థులను చేర్చుకోవటం గురించి ప్రస్తావించగా విడిగా ఏ పార్టీని గురించి చర్చలేదని దాస్ తెలిపారు. నాయకత్వం పాటీలో తనకు వ్యతిరేకంగా 144 సభ్యులతో వోటు చేసిన మాజీముఖ్యమంత్రి జనసంగ్ ప్రముఖ కార్యకర్త శ్రీ మఖన్‌సింగ్‌కు మంత్రివర్గంలో స్థానం ఇచ్చినట్లు ఆయన చెప్పారు.

షెడ్యూల్డ్ కులాల, ముస్లింల, వెనుకబడిన తరగతుల అభ్యర్థుల సంఖ్యను పెంచటంవలన తన మంత్రివర్గ నిర్మాణం విస్తృత ప్రాతిపదికపై జరిగినట్లు ఆయన వివరించారు. ఇంతకుముందు మంత్రివర్గంలో షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు ఇద్దరు, ముస్లిమ్ అభ్యర్థులు ఇద్దరు ఉండగా తన మంత్రివర్గంలో వారి సంఖ్య పెరిగిందన్నారు.

పాండే హెచ్చరిక

రాజకీయ సూత్రాలన్నిటినీ తృణీకరిస్తే, గౌరవప్రదమైన రాజకీ అవకాశాలు లేకుండా చేస్తే, రాజకీయాలల్లో "తిరుగుబాటు"కు అవకాశము లేకుండాపోదని ఉత్తరప్రదేశ్ జనతా శాసనసభ పక్షంలోని అసమ్మతివర్గం నాయకుడు శ్రీ రాజమంగల్ పాండే హెచ్చరించారు.

అసమ్మతి వర్గం జనతా పి. ఎల్. పి. ల సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ, సమావేశానికి 140 మందికిపైగానే హాజరయ్యారనీ, ఆత్మ పరిరక్షణార్థం సమర్థు లలో కూడా ఎక్కువగానే వుంటుందని శ్రీ పాండే అన్నారు.

జనతా శాసనసభాపక్షం నూతన నాయకుడు శ్రీ బనార్సీదాస్ పక్షపాత దృష్టితో తీసుకున్న చర్య ఫలితంగా పార్టీలో ఐక్యతకు ముప్పు ఏర్పడిందనీ, గనుక పార్టీలో ఐక్యతను నిలబెట్టే దిశగా చర్యలు తీసుకోవడానికి కేంద్ర అధిష్ఠానవర్గంవారు జోక్యం చేసుకోవాలని సమావేశం కోరింది.

ఏకమనస్కతగల జనతా శాసనసభ్యుల సమావేశం ఈ సమావేశాన్ని పిలుపు పేర్కొన్నారు.

కేంద్రంలో జనసంగ్‌తో అధికారాన్ని పంచుకుంటూ, జనసంగ్‌ను నిందించే వారే నిబాయితీపరులు అయితే తమ సిద్ధాంతాల గురించి ప్రజలను నమ్మించడానికి వారు కేంద్రంలోను, రాష్ట్రాలలోను పదవులకు రాజినామా యివ్వడం మంచిదనీ, యిది జరిగేవరకు వారి చర్యలన్నీ రాజకీయదగాలనే ప్రజలు అనుకుంటారని శ్రీ పాండే అన్నారు.

జనతాపార్టీని ఏర్పాటు చేయడంలో జనసంగ్ పాత్ర, చమటోడ్చి జనతాపార్టీని ఏర్పాటు చేశామని చెప్పుకునేవారి పాత్రత కంటే ఏవిధంగాను తక్కువ కాదని ఆయన అన్నారు.

యు. పి. లో నూతన జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చాలా పక్షపాతంతో చేసినట్టే దని, సమ స్థితిలో లేనట్టే దని, అధికార పక్షం విధానాలు, కార్యక్రమాలను అమలు జరుపలేనట్టే దని అసమ్మతి వర్గం జనతా శాసనసభ్యుల సమావేశం పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

తెన్నేటి సంతాపం

విశాఖపట్నం, మార్చి 7:

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య మృతిపట్ల జనతా పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం విచారాన్ని వ్యక్తపరచారు.

స్వర్గీయ అయ్యంకి తమకు పాత స్నేహితులనీ, ఆయన గ్రంథాలయోద్యమానికి జీవితం అంకితం చేశారనీ పేర్కొంటూ ఆయన కుటుంబ సభ్యులకు శ్రీ తెన్నేటి తమ సానుభూతిని తెలిపారు.

హర్యానా రాష్ట్రానికి 22 కోట్ల లోటు బడ్జెట్

చండీగఢ్, మార్చి 7:

హర్యానా రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ అటల్ బిహారీ జైన్ బుధవారంనాడు అసెంబ్లీలో 79—80 సంవత్సరానికి రూ. 22.84 కోట్ల లోటు బడ్జెట్ ప్రతిపాదించారు. ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ బస్సు టికెట్ రేట్లను 12.5 శాతం పెంచారు. సాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు హెచ్చించారు.

కేంద్ర బడ్జెట్ ముందుగా వెల్లడయినట్లు ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 7: బడ్జెట్ వివరాలు ముందుగా వెల్లడయాయనే ఆరోపణపై ఉప ప్రధాని, ఆర్థిక మంత్రి శ్రీ చరణ్ సింగ్‌పై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని స్పీకర్ శ్రీ కె. యస్. హెగ్డే తోసిపుచ్చారు.

తీర్మానానికి కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కమలాధర, ఇందిరా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వసంత సాతే నోటీసులు ఇచ్చారు. వీటిని స్పీకర్ శ్రీ చరణ్‌సింగ్‌కు పంపారు. బడ్జెట్ ప్రతిపాదనకుముందు వార్తాపత్రికలు, 'మార్నింగ్ ఎక్స్' అనే రెండు పత్రికలు బడ్జెట్‌లో ఏవి విశేషాంశాలు వుండవచ్చో ప్రచురించాయి. ఈ పత్రికల వ్యాఖ్యలపై ఒక నివేదిక అందిందనీ, ఆర్థిక పరిస్థితిపై సర్వే నిమిత్తం అయిందత్వాత పత్రికలు పూహాగానాలు చేయడం కొత్త కాదనీ ఈ నివేదికలో పేర్కొన్నారని శ్రీ హెగ్డే చెప్పారు.

పత్రికల పూహాగానాలను బడ్జెట్ ప్రతిపాదనలకు మధ్య వ్యత్యాసం ఉన్నదని, బడ్జెట్ ముందుగా వెల్లడి కాలేదని తమకు నమ్మకం కుదిరిందనీ శ్రీ హెగ్డే అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సి ఫెన్‌మాట్లాడుతూ, పత్రికా వార్తలను, బడ్జెట్‌కు ఎన్నో అంశంలో సామీప్యత ఉన్నదని, ఎంత లోటు వుంటుందని విషయంపై కూడా పత్రికా సంస్థలు ముందుగా ఇవ్వాలని అన్నారు. ఇది చాలా తీవ్రమైన విషయమని ఆయన పట్టుబట్టారు.

ఇది పత్రికలకు సంబంధించిన

గంటల పంచాంగం

1979 మార్చి 8 గురువారం
శ్రీ శార్వరి సంవత్సర ఫాల్గుణ మాసం. పౌర్ణమి
శుద్ధ దశమి సా. 2—22, ఆర్ద్రా
ఉ. 7—05, వర్జ్యం లే. 8—38 రం
10—21 కు.

1979 మార్చి 9 శుక్రవారం
శుద్ధ ఏకాదశి సా. 4—53, పునర్వసు
మ.10—00, వర్జ్యం సా. 7—02 రం
8—50 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవరయప్రియమగు తన మనసంబునకగుదా
పొరులకు నవి సేయకుమనికి
పరాయణుడు పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీకాళయుక్త నామ సం. ఫాల్గుణ శుద్ధ దశమి
గురు వా ర ం.

పారిశ్రామిక అభివృద్ధికి కామన్వెల్త్ కృషి

పారిశ్రామిక అభివృద్ధి సాధించేందుకు కామన్వెల్తు దేశాల మధ్య పరస్పర సహకారం అవసరాన్ని గురించి చర్చించేందుకు కామన్వెల్తు దేశాల పరిశ్రమశాఖ మంత్రుల సమావేశం ప్రస్తుతం బెంగుళూరులో జరుగుతున్నది. ఇటువంటి సమావేశం జరుగడం బహుశ యిదే మొదటిసారి అని, క్రిందటిసారి కామన్వెల్తు ప్రధాన మంత్రుల సభలో భారత ప్రధాని మురార్జి చేసిన సూచన యిప్పుడు కార్యరూపం దాల్చిందని చెప్పబడుతోంది. ఈ సమావేశంలో చర్చల పర్యవసానంగా కుదిరే నిర్ణయాల్లవల్ల ఒక్క కామన్వెల్తులోనే కాకుండా ప్రపంచదేశాల మధ్యకూడా ఒక కొత్త రకమయిన ఆర్థిక సంబంధాలకు దారితీయవచ్చని ఆశించబడుతోంది.

కామన్వెల్తు దేశాలలో ఎక్కువ భాగం, శతాబ్దాల తరబడి వలస రాజ్యాధిపత్యం క్రింద వుండి రెండవ ప్రపంచ యుద్ధానంతరం క్రమంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు. దారిద్ర్య స్థితి నుండి బయటపడి, అభివృద్ధి సాధించడానికి దేనికది సాగిస్తున్న కృషిలో యివి ఎక్కువ భాగం పాశ్చాత్యదేశాల సహాయంపైన ఆధారపడుతూ వచ్చాయి. అయితే, ఇంతకాలం ఈ దేశాలను కేవలం మార్కెట్‌లుగా ఉపయోగించుకున్న పాశ్చాత్య దేశాల వైఖరి పెద్దగా మారకపోవడంచేత అభివృద్ధికృషిలో వీటికి పాశ్చాత్య దేశాల సహాయ సహకారాలు ఆశించినంతగా లభించడం జరగలేదు. కామన్వెల్తుకు అధిష్ఠాన స్థానంలోవున్న ప్రముఖ పారిశ్రామిక దేశమైన బ్రిటన్ కూడా ఈ దేశాలతో వ్యాపారం విషయంలో రాయితీలు కల్పించడం మినహా పారిశ్రామికంగా ఈ వెనుకబడిన దేశాలకు చేయూతనిచ్చినది ఏమీలేదు. ఇప్పుడు బ్రిటన్ ఐరోపా సమిష్టి విపణి సభ్యత్వం స్వీకరించడంతో, ఈ దేశాల వ్యాపారాభివృద్ధికి మునుపున్న అవకాశాలు కూడా మృగ్యమయిపోయాయి. దీనికితోడు నూతన ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి వుద్దేశించబడిన, అభివృద్ధి చెందిన వర్ధమాన దశలోవున్న దేశాల మధ్య సంప్రదింపులు కూడా ప్రతిష్టంభనలో పడిపోయాయి. ఈపరిస్థితిలో కామన్వెల్తుదేశాలు తమలో తాము సహకరించుకోవడం ద్వారా అభివృద్ధికి గల అవకాశాలను అన్వేషించడంలో తప్పులేదు.

కామన్వెల్తులో వర్ధమానదశలో వున్న దేశాలలో పెద్దద, పారిశ్రామికంగా చెప్పుకోదగినంత అభివృద్ధి సాధించినది భారతదేశం. ప్రపంచంలో పారిశ్రామికంగా సంపన్నమైన పెద్ద దేశాలలో భారత్ పదవది. అంటే స్వాతంత్ర్యానంతరం స్వల్పకాలంలో అది సాధించిన అభివృద్ధి ఎటువంటిదో అర్థం చేసుకోవచ్చు. కాగా ఇప్పటికింకా వెనుకబడివున్న అనేక కామన్వెల్తు దేశాలు పారిశ్రామికాభివృద్ధి విషయంలో భారత్ అనుభవాన్ని శాస్త్ర సాంకేతిక విషయాలలో అది సాధించిన నైపుణ్యాన్ని తమ అభివృద్ధికి స్వీకరించటానికి ఎటువంటి అభ్యంతరం ఉండబోదు. అలాగే తనకు వీలైనంతలో, భారత్‌కు కావలసిన సహాయ సహకారాలను అది అందించవచ్చు. భారత దేశానికి సంబంధించినంతమటుకు ఇతరులకు సహాయపడటంలో ఎటువంటి షరతులు ఆంక్షలు ఉండవని బెంగుళూరు సమావేశంలో శ్రీ మురార్జి హామీ ఇవ్వటం జరిగింది. పరస్పర శ్రేయస్సే ప్రధానంగా ఆ దేశాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సహకరించి పనిచేస్తే అభివృద్ధి సాధన ఏమంత కష్టమైన పనికాదు.

జాతి వివక్షతా ప్రవృత్తులు, ఫలితాలు

జాతి వివక్షత మానవ సంక్షేమానికి బద్ధ శత్రువు

భారతదేశమంతటా, మనూరు తెలంగాణా ప్రత్యేకించి కనబడి కోస్కొనవలసిన రీతిని అంతర్జాతీయ జాతివివక్షతా వ్యతిరేక సంవత్సరం పాటించబడుతోంది. తెల్లజాతి ప్రత్యేకతను కాపాడుకుంటూ మనవే వెనంతో, వారికి దూరంగా నల్లజాతి ఉండేటట్లు చేయడానికి ఏర్పాట్లు చేసి వారి విద్య, భూస్వామ్యం పాక్కు, వివాహ నిర్వహణ, పారిశ్రామిక నిర్వహణ వ్యవస్థలపైన కామన్‌రిత్యా ఆంక్షలు నేర్పర్చి, నిగ్రోలతో మా నల్లవారందర్ని దిగజారుడు స్థితికి తెచ్చి, వారిచేత తక్కువ వేతనాలకు పూడిగం చేయించుకుని, వారి శ్రమశక్తిని దోపిడిచేసి, తామూ ధనాధిక్యులు కావడానికి తెల్లవారు చేస్తున్న దమ్మ్యమే జాతివివక్షతా చర్యలు. ఆఫ్రికా బెజిల్, జావా, దక్షిణాఫ్రికాలో స్థానిక శ్రామికులచేత ప్రవాహం వచ్చిన తెల్లవారు తోటల్లోనూ, గనుల్లోనూ తక్కువ వేతనాలకు పని చేయించుకుంటున్నారు. లాటిన్‌అమెరికా, అమెరికా సంయుక్త రాష్ట్రాలకు, వెస్ట్ ఇండీస్‌కు దక్షిణాఫ్రికా నుండి బానిస శ్రామికుల్ని తెచ్చి పని చేయించుకుంటున్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో తెల్లభూస్వాములు నల్లకూలుల్ని, వ్యవసాయ శ్రామికుల్ని దోపిడి చేస్తున్నారు. అమెరికాలోని ఇంగ్లీషు కాలనీలలో నిగ్రోలు సాంఘికంగా తక్కువవారుగా ఎంచబడుతున్నారు. రాజకీయ, ఆర్థిక అన్యాయాలకు గురిచేయబడుతున్నారు. నిగ్రోలు విద్యావంతులైనప్పుడు వారి ప్రాంతాలను ప్రాన్సు, పోర్చుగల్‌లో భాగాలు చేసుకోవాలనే దేశ పాలకులు యత్నించారు. వ్యవసాయం పరిపాలనకు కావలసిన సామర్థ్యం ఏర్పడినప్పుడు వారిస్వాతంత్ర్యం ఇంగ్లండు యోచించింది. కాని సామర్థ్యం ఏర్పడిందో, లేదో తెలియజేసేదెవరో ఇంగ్లీషు వారు చెప్పలేదుకదా?! దక్షిణఆఫ్రికన్లు పోలెన్ బాంట్స్, బంటూ జాతులను పేరుగా ఉంటారు. నల్లజాతులు, వారికై ప్రత్యేకంగా ఏర్పర్చిన కాంపౌండ్లలో హీనులుగా, తెల్లజాతి ప్రవాసులకు దూరంగా, ఉండే ఏర్పాట్లు కటుత్రిటంగా చేయబడినవి.

అయితే ఈ రాజకీయదుష్పరిపాలనకు, తెల్లవారి ఆర్థిక అవసరాలకు సర్వథా ఏర్పడింది. తెల్లవారి పరిశ్రమలకు నల్లజాతి శ్రామికుల అవసరం కాగా, నల్లజాతిని ఉపయోగించుకోవడానికి వ్యూహాన్ని మార్చవలసి వచ్చింది. హెండ్రిక్ వెర్వర్ ప్రోద్బలంతో టామ్లిన్‌సన్ కమిషన్ నల్లవారిస్వయంపరిపాలనకు ప్రణాళికితయారు చేసింది కాని, ఈ ప్రణాళిక ప్రవంచాన కామోదయోగ్యం కాదని వెర్వర్ గ్రహించాడు.

అందువల్ల వారిని జాతి సమూహాలుగా విభజించి దక్షిణాఫ్రికా నిగ్రో సమస్యను పరిష్కరించడానికి తలపెట్టాడు.

తదనుసారంగా నిగ్రోలకు ప్రత్యేకించిన పదమూడు శాతం భూమిలో వారికి ఆర్థికంగా తగినట్టుండే బంటూ స్థాన్స్‌ను ఏర్పర్చాలని టామ్లిన్‌సన్ కమిషన్ సిఫారసు చేసింది.

ఈ బంటూస్థాన్స్‌లో, నిగ్రోలకు పాతిక వరిశ్రమల్లో 20 వేల ఉద్యోగాలు, ప్రభుత్వాది ఉద్యోగాలలో 30 వేల ఉద్యోగాలు ఏర్పర్చడానికి నిశ్చయించారు. తద్వారా నల్లవారిని తెల్లవారి ప్రాంతాలనుండి తొలగించాలనుకున్నారు. కాని బంటూస్థాన్స్‌లో 25 వేల ఉద్యోగాలను మాత్రమే ఏర్పాటు చేయగల్గితే నల్లతెల్లవారి కలలు నిజంకాలేదు. జాతివారు వారిప్రక్కనున్న తమ వికేంద్రీకరణబడిన పరిశ్రమల్లో 85 వేల ఉద్యోగాలు మాత్రమే ఏర్పర్చగల్గారు. పట్నాలలో ఇంటి నవారు, పదిహేను సంవత్సరాల నుండి పట్నాల్లో ఉన్నవారు, పరభాషా జాతి సంబంధాలు ఒకే యజమాని క్రింద పనిచేసిన నల్లవారు మినహా, మిగతా నల్లవారంతా ప్రవాస నియమాల కనుగుణ్యంగా, తాత్కాలికంగా మాత్రమే, తెల్లవారి ప్రాంతాలలో పనిచేయవచ్చున్నారు. ఇటువంటి నల్ల శ్రామికులు సంవత్సరానొక్క వెలమాత్రం బంటూస్థాన్‌లోని తమ కుటుంబాలకు పోయి ఉండవచ్చునన్నారు. అందువల్ల కుటుంబ విచ్ఛిన్నత, క్రిమినల్ నేరాలు, త్రాగుబోతు తనము, చట్ట విరుద్ధ సంబంధాల ప్రవాసులైన నల్లవారిలో తెల్లవారి ప్రాంతాల్లోను, నల్లవారి ప్రాంతాల్లోను పెరిగినవి.

తెల్లవారి పరిశ్రమల్లో శ్రామికుల్ని ఎక్కువగా సమకూర్చుకునే ఆర్థికావసరాలను తీర్చుకునేందుకు, ఎక్కువమంది నల్ల శ్రామికులకు కార్యనిర్వాహక నైపుణ్యాలు నవనిర్మాణం చేసుకునే అవకాశం ఇవ్వాలన్నట్లేదు! ఇందువల్ల తెల్లవారికి దోపిడి చేసే అవకాశాలు బాగా లభ్యమవుతాయి కదా? కాబట్టి గత దశాబ్దాలన్నర కాలంలో ఉద్యోగ రిజర్వేషన్ మాత్రాలకు మినహాయింపుల్ని సాంప్రదాయాలకు మార్పుల్ని చేయడం అప్పనిసరికాగా "శ్రామిక మార్కెట్‌లో" వెనుకాటిగా మార్పు వచ్చింది.

తెల్ల శ్రామికుల కొరత ఎక్కువగా ఏర్పడుతోంది. క్షణ్ణపటిమానం కొరకు ఎక్కువమంది శ్రామికుల్ని చేర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. నల్లశ్రామికుల్ని చేర్చుకుంటేనే ఈ అవసరం తీరుతుంది. అందువల్ల తెల్లవారి అభివృద్ధి నిరోధక 'రిజర్వేషన్స్' కూడా 'జాబ్స్' రూపాలను మార్చకతప్పడం లేదు తెల్లవారి కొరకు రిజర్వు చేసిన 'జాబ్స్' నల్ల శ్రామికులకిచ్చేందుకు పనిని విభజించి, పనిచేసే తీరులో తక్కువ నైపుణ్యాన్ని ప్రవేశపెడుతున్నారు. కాని దక్షిణాఫ్రికా ఆర్థిక వృద్ధి రేటు భవిష్యత్తులో తగ్గకుండా ఉండాలంటే నైపుణ్యం గల నల్లశ్రామికుల్ని ఎక్కువగా తయారు చేసి పనిలోకి తీసుకోక తప్పదు

(ఇంకావుంది)

-డాక్టర్ బి. ఆర్. కె. రావు

కళ్లు

పంచేంద్రియాలలో కళ్లు ఒకటి. శ్రీ మహామిమ్నవు మార్యచంద్రుల్నే తన కుడి ఎడమ నేత్రాలుగా చెప్పుకున్నాడు. పరమేశ్వరుడి మూడవ కన్ను ఎంత భయంకరమైనదో మన్మథ దహనమే మనకు చెబుతుంది. మహిషాసుర మర్దని కాళికాదేవి నేత్రాలలో కురిపించే నిప్పులింగాలే భయంగొల్పుతాయి.

ఆమె కన్నులలో అనంతాంబరపు నీలి నీడలు దర్శించాడో కవి కుమారుడు. వాయుడు బావ ఏంకి 'కల్లెత్తితే సాలు కనకాభిషేకాలు' అని మురిసిపోయాడు. ఆడదాని కళల్లో తామర పద్మాలు, కలువ పూవులు చూచారు సంప్రదాయ కవులు. లేడి కన్నులతో, చేప కన్నులతో ఉపమించి పూరట పొందారు మరికొందరు కవులు. 'ఇంతలు కన్నులుండ, తెరువెవ్వరి వేడెదు భానుచంద్ర' అని వరూధిని చేత పలికించాడు అల్లసాని పెద్దనామాత్యుడు.

యువనప్రాంగణంలో అడుగుపెట్టిన యువతీ యువకులు కళ్లు కళ్లు కలుపుకుంటారు; మాటలతో మాట్లాడుకొంటారు. ఆ అమ్మడు 'కళ్లు కళ్లు కలిసినక పోలేవు' అని తన ప్రేమికుడితో డంకా బజాయించి చెప్పేస్తుంది. కళ్లు ఆనందాన్ని కురిపిస్తాయి, విషాదాన్ని పలికిస్తాయి. సిగ్గు, భయము, కోపం, జిఘత్సలు— ఒకటేమిటి నవరసాల్ని నేత్రాలలో మనం చూడవచ్చు. కొందరివి విశాల నేత్రాలైతే, మరికొందరికి మిడిగుడ్లు. కొందరివి చిలిపి కళ్లు అయితే, కొందరివి చీకిరి కళ్లు. కొందరి కళ్లు ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్లు దీనత్వానికి ప్రతిబింబంగా ఉంటాయి. మరికొందరి నేత్రాలు ఆరోగ్యంగా ఉత్సాహానికి వూపిరిపోస్తుంటాయి. కళ్లు మన జీవితాలకు ఆశా దీపాలు. కళ్లు లేని గ్రుడ్డి వాళ్ల జీవితాలు ఎంత అంధకారబంధురమో మనం చూస్తూనే ఉన్నాము. భగవంతుని ఈ సుందర సృష్టిలో గగనాన చందమామను, మినుకు మినుకుమనే చుక్కలను, దూరాన నీలాకాశంతో దోబూచులాడే నీలి పంచాదాన్ని, పచ్చదనం పులుముకున్న ప్రకృతిని దర్శించి ఆనుభూతికి లోనవటానికి ఈ కళ్లే కదా మనకు వరప్రసాదాలు.

పూర్వం కోపాలు శ్రుతి మించినప్పుడు శాపాలతో కళ్లు పోగొట్టేవారు కొందరు తాపసోత్తములు (వారిని ఉత్తములన వచ్చునా?). కాని ఈనాడు కళ్లు తెరచిన మానవత సాటి మానవుడిని నేత్రదానంతో ఆదుకుంటోంది. ఈ లోకంలో జరిగే అన్యాయాల్ని, అక్రమాల్ని కళ్లారా చూచేటప్పుడు మనలో స్పందన కలుగుతుంది. కొందరు విదుటివాళ్లు బాగుపడుతుంటే కళ్లలో నిప్పులు పోసుకుంటారు. ఆనందోద్వేగాన్ని ఆనందబాష్పాలుగా కళ్లు వలికిస్తాయి. దుఃఖావేశాన్ని అశ్రుపూరిత నయనాలే చాటి చెబుతాయి. భక్తులంతా భగవంతుని కడకంటి చూపులు తమపై ప్రసరించాలని, తమ జీవితాలలో ఆనందం వర్షించాలని ఆశిస్తారు.

-గుంటు సరస్వతి.

"ఈ బడ్జెట్ వల్ల మనకు అదనంగా చాలాఖర్చు అవుతుందనుకో - అయినా అదంతా నిర్మాతల దగ్గర్నుండి రాబడతాగా!"

రైల్వేబడ్జెట్

ఆర్యా! కేంద్ర రైల్వే మంత్రి శ్రీ మధు దండావతే పార్లమెంటులో ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెటును చూచిన ఆంధ్రు లెవరు హర్షించరు.

ఏనాడో ప్రారంభించిన బీబీనగరు నడికుడి రైలుమార్గంకాని మాచర్ల గుంటూరు బ్రాడ్‌గేజిగా మార్చడంగాని జరిగియుండలేదు. కొత్త బడ్జెటులో కూడ సంపూర్ణముగ కేటాయించక పోవడం విచారనీయమను.

అంతియేకాదు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన నాగార్జున సాగరుకు రైలుమార్గం నిర్మించి మాచర్లను కలపినచో వినోద యాత్రికులకు ఎంతో సౌకర్యము కలుగజేసిన వారగుదురు.

త్రిపురమల్లు లక్ష్మయ్య 4/12
బ్రాడిపేట గుంటూరు—2.

గోవధ నిషేధం

ఆర్యా! గాంధిజీ ప్రబోధించిన సర్వోదయ శిబ్దంలో అంత్యోదయం ఇమిడియున్నది. అంటే దానిలో కేవలం మానవుల శ్రేయస్సు మాత్రమే కాకుండా జంతు ప్రపంచం యొక్క, వృక్ష ప్రపంచం యొక్క శ్రేయస్సు కూడ ఇమిడి ఉంది. మొత్తం గ్రహమండలానికి సంబంధించిన ప్రకృతి విధానాన్నంతటిని ఇది మానిస్తుంది.

వివిధ మత ప్రవర్తకులు, మహా పురుషులు దీనిని వివిధ నామాలతో పేర్కొన్నారు. దీని సారాంశం ప్రతిపాదితే లేదితమ్ పట్ల గౌరవం కలిగి ఉండడమే. ఈ పాడ్య కాలంలో దీన్ని మనకు ప్రబోధించిన మహా పురుషులలో గాంధి వినోబాలు.

'ప్రాణులన్నిటిని ప్రేమించు, ప్రాణులన్నిటిని పెంపొందించు' అన్నదియే వారి వినాదము. కేవలం కరుణాభావంతోనే గాక హేతుబద్ధమైన, ఆర్థికమైన ప్రయోజనం దృష్ట్యాకూడ వినోబాజీ విచక్షణా రహితమైన గోవధను అరికట్టడంకోసం తమ ప్రాణాలని పణంగా ఒడ్డారు. గోహత్య మనకు మాతృదేవత పలే పాలు ఇస్తుంది. వ్యవసాయానికి పనికివచ్చే ఎద్దులకు జన్మనిస్తుంది. భారత వ్యవసాయ రంగానికి అతి ఆయువు పట్టువంటిది. అవుని రక్షించడంవరకు మాత్రమే ప్రస్తుతం వినోబాజీ పట్టుదల వహించారు. ఆయన కార్య విధానం సహేతుకమైనది. అందరి శ్రేయస్సుకి అనుకూలమైనది. ఆయనను మనర్మించే వారు కూడ మనూడ నమ్మకముతో కాక హేతువాద దృష్ట్యానే మన్నిస్తున్నారు.

గాంధిగారి నిర్మాణ కార్యక్రమాలతోపు, సర్వోదయ కార్యక్రమటంలోను పనిచేసే వారిలో కొందరు ఇప్పటికీ ఉన్నారు. వారిలో ఒకరు శ్రీ మహామిమ్నవు మార్యచంద్రుల్నే తన కుడి ఎడమ నేత్రాలుగా చెప్పుకున్నాడు. పరమేశ్వరుడి మూడవ కన్ను ఎంత భయంకరమైనదో మన్మథ దహనమే మనకు చెబుతుంది. మహిషాసుర మర్దని కాళికాదేవి నేత్రాలలో కురిపించే నిప్పులింగాలే భయంగొల్పుతాయి.

ఆమె కన్నులలో అనంతాంబరపు నీలి నీడలు దర్శించాడో కవి కుమారుడు. వాయుడు బావ ఏంకి 'కల్లెత్తితే సాలు కనకాభిషేకాలు' అని మురిసిపోయాడు. ఆడదాని కళల్లో తామర పద్మాలు, కలువ పూవులు చూచారు సంప్రదాయ కవులు. లేడి కన్నులతో, చేప కన్నులతో ఉపమించి పూరట పొందారు మరికొందరు కవులు. 'ఇంతలు కన్నులుండ, తెరువెవ్వరి వేడెదు భానుచంద్ర' అని వరూధిని చేత పలికించాడు అల్లసాని పెద్దనామాత్యుడు.

యువనప్రాంగణంలో అడుగుపెట్టిన యువతీ యువకులు కళ్లు కళ్లు కలుపుకుంటారు; మాటలతో మాట్లాడుకొంటారు. ఆ అమ్మడు 'కళ్లు కళ్లు కలిసినక పోలేవు' అని తన ప్రేమికుడితో డంకా బజాయించి చెప్పేస్తుంది. కళ్లు ఆనందాన్ని కురిపిస్తాయి, విషాదాన్ని పలికిస్తాయి. సిగ్గు, భయము, కోపం, జిఘత్సలు— ఒకటేమిటి నవరసాల్ని నేత్రాలలో మనం చూడవచ్చు. కొందరివి విశాల నేత్రాలైతే, మరికొందరికి మిడిగుడ్లు. కొందరివి చిలిపి కళ్లు అయితే, కొందరివి చీకిరి కళ్లు. కొందరి కళ్లు ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్లు దీనత్వానికి ప్రతిబింబంగా ఉంటాయి. మరికొందరి నేత్రాలు ఆరోగ్యంగా ఉత్సాహానికి వూపిరిపోస్తుంటాయి. కళ్లు మన జీవితాలకు ఆశా దీపాలు. కళ్లు లేని గ్రుడ్డి వాళ్ల జీవితాలు ఎంత అంధకారబంధురమో మనం చూస్తూనే ఉన్నాము. భగవంతుని ఈ సుందర సృష్టిలో గగనాన చందమామను, మినుకు మినుకుమనే చుక్కలను, దూరాన నీలాకాశంతో దోబూచులాడే నీలి

లేఖలు

నిమగ్నమై ఉన్న ప్రతి కార్యకర్త కేవలం భారత దేశాన్నేకాక యావత్ ప్రపంచానికి అమూల్య ఆలంకారంగా అవుతుంది ఆచార్య వినోబాజీ సంరక్షించటానికి ప్రజాధిప్రాయాన్ని చైతన్యవంతం చేయడానికి పూనుకోవలసిన అవసరం ఈనాడు ఎంతైనా ఉంది. వ్యక్తిగతమైన, సాంఘికమైన లేక సంస్థాగతమైన ఏకారణము చేతనైనా ఏ కార్యకర్త అయినా కేరళ పర్యటను బెంగాల్‌కోసం వినోబాజీని రక్షించడానికి తాము చేయగలిగిన కృషిలో ఎంత మాత్రమూ వెనకంజవేయకుండా ఉండటము వారి కర్తవ్యమను.

ప్రభాకర్ అధ్యక్షులు గాంధి పర్వత సంస్థ విజయవాడ—1.

షష్టిపూర్తిలూ-సన్మానాలూ

ఆర్యా! ఆదివారం సంచికలో శ్రీపాలయ్య చౌదరిగారు ముఖ్యమంత్రి షష్టిపూర్తి ఉత్సవాలనూ, సన్మానాలనూ పమర్శిస్తూ అని పీఠిత ప్రజలు తమ ప్రియతమ నాయకునకు తెలిపే కృతజ్ఞతగా పేర్కొన్నారు. చౌదరిగార్కి ముఖ్యమంత్రి గారి పట్ల ఉన్న ఆదరాభిమానాలకు జోహార్లు. కానివారు అనలు విషయాన్ని మరుస్తున్నారు.

శ్రీ చెన్నారెడ్డిగారు రాజా బూజా పట్టిన కాలం చెల్లిన ఉత్సవాలను వింటుకు అంగీకరించాలో? లక్ష్మణరూపాయలు వెచ్చించిచేసే రాజా పండగలవ (?) తాము విరాడంబరంగా చేసుకొని ఆ ధనాన్ని పీడిత ప్రజానికంకోసం ఖర్చుచేయరాదు?

పి. అచ్యుత రామారావు, అధ్యక్షుడు, విద్యార్థి యువజన సమితి, 30—2—16 దాదాతోట, విశాఖ—4.

అంతరంగిక సమస్య

ఆర్యా! ఫిబ్రవరి 9 వ తేదీన రష్యా దేశపు టాస్ వార్తా సంస్థ ఆర్. ఎస్. ఎస్. సు శ్రేష్ఠమైన పదజాలంతో విమర్శించింది. ఫాసిస్టు అని, ప్రగతి నిరోధక మని... అదనీ...ఇదనీ...ఆ వంకన్న నిందించింది.

ఆర్. ఎస్. ఎస్. మంచిదో, చెడుదో అది మన అంతరంగిక సమస్య. ఈ విధంగా ఆ సంస్థను ఒక పరాయి దేశపు ప్రభుత్వం విమర్శించడం అది మన అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం కాదా? ఎమర్జెన్సీలో ఇదే విధంగా రష్యను ప్రభుత్వం...అచ్చం ఇదే పదజాలంతో లోక్‌నాయక్ జయప్రకాష్‌ను దూషించింది. స్వాతంత్ర్య ఉద్యమపు రోజుల్లో మహాత్మా గాంధి, సుభాస్ బోస్‌లను కూడా రష్యా ప్రభుత్వం ఇదే మాటలతో నిందించింది.

ఒకప్పుడు మన దేశంతో మైత్రి సంబంధాలను నెరుపుతూ...ఈ విధంగా మన దేశపు అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవటం రష్యాకు తగదు. రష్యా ప్రభుత్వానికి తమ తీవ్రమైన నిరసనను తెలియచేయగలరని ఆశిస్తున్నాను.

ఆర్. ఎస్. కె. మూర్తి 23బై 177
బచ్చుపేట, మచిలీపట్నం—521000

పంట పండించి తిండి మానివేయాలా?

ఆర్యా, కేంద్ర బడ్జెట్‌లో పన్నుల భారం విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబాలలో వాడే వస్తువులపైన ఎక్కువ పన్నులు వేసినారు. పెద్ద భూస్వాములకు కొన్ని రాయితీలు కల్పించి, చుట్ట, బీడీ, సిగరెట్లు, సబ్బులు, కిరసనాయిలు, పోస్టల్ రేట్లు పెంచటం ద్వారా ప్రతి కుటుంబానికి విదో రకమైన భారం పెరిగింది.

పన్నుల బడ్జెట్ వలన పంట పండించడానికి కొంత పెట్టుబడి తగ్గినా వారి కుటుంబంలో నిత్య వాడక వస్తువుల ధరలు విపరీతమవుగా పెరుగుటచేత ప్రత్యక్ష రాయితీలకు సంతోషించినా, పరోక్ష పన్నుల భారం పెరుగుటచే రైతుకు మాత్రం లాభమేమిటి? పంట పండించి తిండి మానివేయాలా!

బొబ్బిలి బంగారయ్య, గొల్లవారివీధి, ఆకివీడు—534 235.

కేంద్ర ఆర్థికబడ్జెట్

ఆర్యా, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చరణ సింగ్ ప్రతిపాదించిన ఆర్థిక బడ్జెట్ చాలా లోపభూయిష్టంగా ఉంది. కేవలం వ్యవసాయరంగాన్ని అభివృద్ధి పరచడమే తన ధ్యేయంగా పెట్టుకుని ఈ బడ్జెట్టును రూపొందించినట్లు ఉంది. వ్యవసాయ రంగంపై అనేక రాయితీలు కల్పించి, తద్వారా పారిశ్రామిక ఉత్పత్తి పన్నులపైన పన్నులను పెంచడం పద్ధతిగా లేదు.

భారతదేశంలో వ్యవసాయం జూదం లాంటిది. ఇటువంటి వ్యవసాయరంగంపై పెట్టుబడి పెట్టి, అనేక రాయితీలు కల్పించడం ఒక విధంగా జూదం కొరకు డబ్బు వెచ్చించడమే అవుతుంది. పైగా ఈ రాయితీలవల్ల వ్యవసాయ రంగంలో మన్నికగల రైతులున్నా, ఎక్కువ భూమి గల భూస్వాములే మరింత లాభం పొందే అవకాశం కల్పించినట్లు అయింది. ఉదాహరణకు : వ్యవసాయరంగంలో పంపు సెట్లుకు వాడే డీసెల్‌పై సుంకాలు తగ్గించారు. ఒకటి అర ఎకరాలు ఉన్న సన్నకారు రైతులు సాధారణంగా పంపు సెట్లు వాడరు. అదే ఎక్కువ శాతం భూమి గల కామందులు దీనివల్ల మంచి ప్రయోజనాన్ని పొందగల్గుతున్నారు.

ఈ బడ్జెట్ వల్ల వ్యాపారస్తులు, ధనవంతులకు తప్ప మిగతా ఇతర వర్గాల వారికి ప్రయోజనం చేకూరదనే నిశ్చయిస్తున్నాను.

శుద్ధపల్లి గురుప్రకాష్, ఇంటి నెం. 4—7—10ఎ, ఆగ్రహారం, ఏలూరు—1.

సెంటర్ మార్చాలి

ఆర్యా! ఈనెలలో ప్రారంభమయిన టైపురైటింగ్ లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు గుడివాడలోని వి. జి. కె. స్కూలు సెంటర్ క్రింద ఇవ్వబడింది. ఒక్క నిముసం కూడా విరామంలేని హడావిడి పనులు, కిటకిటలాడే ప్రజానీకపు హడావిడి, పిల్లల మధ్య అభ్యర్థులు టైపు చెయ్యవల్సిన పరిస్థితి వచ్చింది. ప్రతి సంవత్సరమూ ఏదో విధంగా ఆటంకాలు తప్పటంలేదు.

వి. రామన్ 3—179 వి. వి. శ్రీ టి
గుడివాడ—521301.

బలహీన వర్గాల ఉపాధికి ప్రత్యేక పథసంవర్గక పథకం

కర్నూల్, మార్చి 7

మహాజంలోని బలహీనవర్గాల ప్రజలకు ఉపాధి కల్పించటానికిగాను ప్రత్యేక పథ సంవర్గక పథకాన్ని ప్రారంభించటానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ భాను ప్రతాప్‌సింగ్ చెప్పారు.

మేకల అభివృద్ధి అనే అంశంపై ఏడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సులో ప్రారంభోపన్యాసమిస్తూ పేద ప్రజలకు ఆర్థిక సంపాదనకు ఉపకరించే మేకలను సరఫరా చేసే విషయం కేవలం అంత్యోదయ కార్యక్రమంలో చేర్చబడినట్లు శ్రీ భానుప్రతాప్ సింగ్ తెలిపారు.

న్యూఢిల్లీ, మార్చి 7 : చైనా నేపాల్‌దేశాలు నమస్కృగా జరిపిన తనిఖీ కార్యక్రమంలో భారతీయ గగన తలాన్ని చైనా విమానాలు దాటిరాలేదని విదేశీ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ వి. బి. నాజపేయి రాజ్యసభలో ఉద్ఘాటించారు.

యువ తర్కుడు

శ్రీ కట్టా సుబ్బారావు

కథలో, కథనంలో ఏదో కొత్తదనం ఉంటేచాలు ఒక చిత్రం కావ్య రీత్యా విజయవంతమవుతుందని ఆశించడానికి ఆస్కారం కలిగించిన చిత్రమీయా ఆర్ట్ పిక్చర్స్ వారి "నియ్యాల వారి కతయ్యాల" చిత్రం దర్శకుడు శ్రీ కట్టా సుబ్బారావు ఇక ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు.

ఈ రోజులలో పెక్కు తెలుగు చలన చిత్రాలు విఫలం కావడానికి కారణం గురించి ఆలోచిస్తే, ఏదో ఒక సినిమా తియ్యాలనే పేరుతో తలచిన చిత్రాలను నిర్మిస్తున్నారే గాని, మంచి కథను ఎంచుకొని, పేలవంగా తక్కువగా డబ్బు తీసుకొని, పేలవంగా తీయడం కారణంగా ప్రేక్షకులు నిర్మాతలలో నిరుత్సాహం కలిగించడం తద్వారా ఆయన అన్నారు. ఒక కథను గురించి రచయితతో చర్చించి చర్చించాలి. కథ పాత్ర పోషణకు తగిన నటులను కోరాలి. ప్రతిక్షణ పరిస్థితులలో లోటు జరగడం లేదు. తమ్ముని పంపిణీలనే కొరికతో చిత్ర నిర్మాణ రంగంలో ప్రవేశించిన నిర్మాత తన ఆశయాన్ని ఈ కారణంగానే సాధించలేకపోతున్నాడని శ్రీ సుబ్బారావు పేర్కొంటారు.

కథా రచయితలకూ, నటీ నటులకు, తదితరులకూ కొత్త సినిమాకు భిన్నంగా పెట్టుకొని ప్రభుత్వం శిక్షణ ఇస్తే పరిశ్రమ స్థితి వెరుగుపడుతుందేమోనని ఒక ప్రశ్నకు ఆయన సమాధానంగా చెప్పారు. పరిశ్రమను జాతీయం చేయడంగురించిన ప్రశ్నకు సమాధానంగా తాము అందుకు వ్యతిరేకమని ఆయన చెప్పారు.

సినిమాలలో ఫైటింగ్, కెక్కనంటి వచ్చే విధిగా ఉండాలా అని అడుగగా, "సినిమా చూడడానికి వచ్చే ప్రేక్షకులలో వివిధ వయస్సుల వారు, అభిరుచులుగలవారూ ఉంటారు. వీరందరకు నాకసోయినా ఎక్కువమందికి దృప్తి కలిగించాలంటే తగు మోతాదులో



ఫైటింగ్ వంటివన్నీ కథా సమానానికి అనుగుణంగా ఉండవలసినదేనను కుంటాను. ఇవేమీ లేకుండా నిర్మించే చిత్రం

ప్రకటన

రాజ్‌కమల్ ట్రాన్స్‌పోర్ట్, హైదరాబాదులో తమ "లోకల్ డెలివరీ సర్వీస్ డిపార్టుమెంటు"ను ప్రారంభించినట్లు సంతోషపూర్వకముగా తెలియజేస్తున్నది. ఈ సంస్థ అసంఖ్యాకమయిన ఖాతాదారుల రవాణా అవసరాలను తీర్చేందుకు ఈ డిపార్టుమెంటును ప్రారంభించడం జరిగింది. పార్టీలు ఈ క్రింది వారిని సంప్రదించగోర్తాము.

రాజ్‌కమల్ ట్రాన్స్‌పోర్ట్

15-9-78, మహారాజ్‌గంజ్, హైదరాబాద్-500012
ఫోన్ : 53814/43632

మీరు విద్యావంతులు అయినను కాకపోయిననూ వుద్యోగి లేదా నిరుద్యోగి అయినను ఈ ప్రకటన చదువుటకు చాలు.

మీరు పార్ట్‌టైమ్ వుద్యోగానికి లేదా పూర్తికాలపు వుద్యోగానికి అన్వేషణకు స్వస్తి చెప్పవచ్చు.

మీ పట్టణం ప్రజలు మీ కోసం వేచియున్నారు. వారి డబ్బును మా సేవింగ్ స్కీములో దాచుకోవడానికి వారు కుతూహలపడుతున్నారు. వారి డబ్బును మా పథకాలలో దాచుకోవడానికి మీరు సహాయపడి పతినెల వేలాదిరూపాయలు ఆర్జించుకోవచ్చును

ఉచిత దరకాస్తుఫారం, స్కీము లిటరేచరు, కమిషన్ బార్డులకు సంప్రతించండి లేదా వ్రాయండి. మీ సమీపములోని మా బ్రాంచికి లేదా

Regional offices

For more details contact or write to:
GUJARAT SAVINGS

BANK 5-1-751, Street, Kothi, Opp. Taj Hotel, HYDERABAD-1. Tel: 57406

Gandhi Nagar, Kotwari Building, Basant Road, VIJAYAWADA. Tel: 72152.

Dr. S.N. Sahu Building, Rani Hat, CUTTACK 1

48/7-3, Dandopath, Station Road, VISHAKHAPATNAM-530 015.
1-5-51, Nizam Road, Near Clock Tower, Jagtiyal P.O., KARIMNAGAR.
Dr. S. Subbaiah's Clinic, Gandhi Chowk, WARANGAL.
1-5-5, Shanti Road, KARIMNAGAR.
Passenger Road, NALGONDA
3-6-27, Shah Bazar, MEHABOOBNAGAR.
D.No. 23/11-48, Nursing Bldg., Sitara Bazar GUNTUR-3.
10/177, Main Road, ELURU.
8-24-321, K.V.P. Bldg., Main Road, RAJAHMUNDRY.
Near Road Opp. Rajendra Theatre, TENALI.
Sajjala Road, KAKINADA.
77, Chandulal Building, 1/1 Sangat Cross Road, Opp. Cincendal, SECUNDERABAD-500 003
P.V.N. Mansion, Sathagiri Street, CHITTOOR.
Near AMUL Tablet S.O., NIZAMABAD.

Opp. Cochin Cafe, Trunk Road, ONGOLE.
21-165, Sowcar Fakir Saheb Street, CUDDAPAH.
P.R. Rao Bldg., Main Road, KAKINADA.
Raja Building, 3rd Floor, Opp. Municipal Gas Stand, SRIKAKULAM.
7-142, Prakash Road, ANANTAPUR.
15, J.V. Municipal Buildings, Trunk Road, NELLORE.
B-3-51, Sundar Talkies Road, KURNOOL.
Aneya Vilas, Main Road, MACHILIPATNAM-521 001.
Ganesh Bhavan Hanamkonda Chowrasta, WARANGAL-506 004.
College Road, KADIRI.
Door No. 8/6 A, Gandhi Road, PRODDATUR-516 360.
Municipal Building, Up Stairs, Room No. 3, ADONI.
Urban Bank Road, Near Bazar, BERHAMPUR-ORISSA.
Dr. S.N. Sahu Building, Rani Hat, CUTTACK-1.

BRANCHES ALL OVER INDIA
H.O.: 318, Mandaveli Road, BOMBAY-400 002. Tel: 310005—310653.

మా తిరుపతి బ్రాంచి చిరునామా :
2 వ అంతస్తు, 490, బండ్లవీధి, తిరుపతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కలెక్టరు వారి కార్యాలయము, నిజామాబాద్

నెంబరు: B5/17564/78. తేది: 23—1—1979.

వేలము ప్రకటన

నిజామాబాద్ జిల్లాకై టేటాయించబడిన నెంబరు. APY 1896 గల జీప్ ప్రభుత్వముచే G.O.Rt. నెంబరు: 2032, రెవెన్యూ (J) డిపార్టుమెంటు తేది : 21—9—78 క్రింద పనికి రానిదిగా (కండెమ్డ్) ప్రకటించబడింది. పైనవెప్పిన వాహనమును తేది : 19—3—1979 నాడు ఉదయము 11.00 గంటలకు తహశీల్ ఆఫీసు, నిజామాబాదు నందు వేలం వేయబడునను ఈ వేలమును నిర్వహించుటకు అధికారము గల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, నిజామాబాదు వారి సమక్షములో జరుపబడును. ఆసక్తి గల వ్యక్తులు యీ వేలమునందు పాల్గొనగోరి బడుచున్నారు. ఇందుకై ప్రభుత్వమువారిచే నిర్ణయించబడిన ఖరీదు రూ: 1,750. రద్దు పర్చబడిన జీపు యొక్క వివరములు యీ క్రింద ఇవ్వబడినవి:—

రిజిస్ట్రేషన్	—	APY 1896,
తయారు	—	జీప్ GT 2A
మోడల్	—	1952.

పై జీపు తహసీల్, నిజామాబాదు వారి మోటార్ గేరేజి నందు పరిశీలనకై లభించును. ఆసక్తిగల వ్యక్తులు ఏ పనిదినమునైనా, ఈ ఆఫీసువారి వేళలయందు చూడవచ్చును.

నియమ నిబంధనలు;

1. ఆసక్తిగల పాటీదారులు వేలము పాటీ జరుగు తేదీనాడు ఉదయము 10.30 గం. లకు ముందుగా యీ కార్యాలయమునందు రూ. 350—లను రొఖ్కముగా డిపాజిట్ చేయవలయును. ఈ మొత్తము విజయముపొందని పెండరు దారులకు వేలము ముగిసిన వెంటనే తిరిగి చెల్లింప బడును.
2. డిపాజిట్ చెల్లించని పాటీ దారులను వేలమునందు పాల్గొనుటకు అనుమతింపబడరు.
3. విజయము పొందిన పాటీదారుడు వేలము ముగిసిన వెంటనే వేలము మొత్తములో 1/4 వ వంతు పిమ్మట డిపాజిట్ చేయవలయును. మిగిలిన మొత్తమును వేలం భాగం చేసినది లగాయతు పదిహేను రోజులలోగ చెల్లించవలెను. అంతకు వాహనము తీసుకొని పోవుటకు అనుమతింపబడును. ఈ కాలములో పాటీదారుని బాధ్యతన్నూ వాహనము వుంచబడును.
4. ఈ వేలము ట్రాన్సుపోర్టు కమీషనరు యొక్క ఆధీనపరచుటకు లోబడి వుండును.
5. పాటీదారుడు పై 3వ నిబంధనలో తెలిపిన విధంగా మిగిలిన మొత్తమును చెల్లించి వాహనమును తీసుకొనిపోనివిడనల ఆతడు చెల్లించిన పాట మొత్తములో 1/4వ మొత్తము డిపాజిట్ మొత్తముకూడా ప్రభుత్వముచే భుక్తపర్చుకొనబడును.
6. తహసీల్ ఆఫీసు, నిజామాబాదునుండి వాహనములు తీసికొనిపోవుటకు విజయము పొందిన పాటీ దారుడు తనస్వంత ఏర్పాట్లు చేసుకొనవలెను.
7. ఏకారణమునైనను తెలుపకనే వేలమును అంగీకరించుటకూ, లేదా తిరస్కరించుటకూ కలెక్టర్, నిజామాబాదు వారు పూర్తి హక్కును కలిగియున్నారు.
8. ట్రాన్సుపోర్టు కమీషనర్, ఏ. పి. హైదరాబాద్ వారినుండి ఆధీనపర్చినట్లు ఉత్తర్వులు అందిన తరువాతనే వాహనమును విజయముపొందిన పాటదారునికి అప్పగించబడును.

(సం) యస్. ఆర్. శ్రీనివాసన్,
జాయింటు కలెక్టర్, నిజామాబాద్.

DGIPR No. 245/Advt/79

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones : 36992, 35867

వార్తాకదంబం

స్వాతంత్ర్యయోధులు సమ్మెవిరమణ

ధర్మవరము తాలూకాలో స్వాతంత్ర్య సమర యోధులు తమ నిరాహార దీక్షను విరమించుకున్నారు. శ్రీ ఆదార్య రంగా ఇటీవల ధర్మవరములో జరిగిన స్వాతంత్ర సమర యోధుల సభలో వారికి ఇచ్చిన సంభావను పురస్కరించుకుని, సమరయోధులు సమ్మెను విరమించారు. వారి సమస్యలపై తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆయన జిల్లా కలెక్టరును కోరారు. స్వాతంత్ర్య యోధుల కోర్కెలన్నీ త్వరలో పరిష్కారం చేయుగల మని రెవిన్యూ డివిజనల్ అధికారి తాశిల్దారు హామీ ఇచ్చారు. (స్వ. వి.)

కూడుకుల తోటలో ప్రాథమిక పాఠశాలకు ప్రారంభోత్సవం

కల్యాణదుర్గం పంచాయితి సమితి లోని కూడుకుల తోట గ్రామములో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రథమిక పాఠశాలకు జవులి శాఖామంత్రి శ్రీపి. వి. చాదరి, ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. నాటి సభకు దాడగడ్డ సర్పంచు శ్రీ కె. తిమ్మ రాయప్ప అధ్యక్షత వహించారు. గ్రామస్తులు పాఠశాల నెలకొల్పడానికి గాను భవనం అంద జేశారు. విరాళాలు కూడా ఇచ్చారు. ఈ గ్రామములోని బలహీన వర్గాల వారికి ఇళ్ల స్థలాలు, ఇతర సౌకర్యాలు అంద జేస్తామని శ్రీ చౌదరి గ్రామస్తులకు తెలిపారు. మండలాభివృద్ధి అధికారి శ్రీ జి. కొండయ్య వందన సమర్పణ చేశారు.

నేటి చలన చిత్రాలు—ఫిల్మ్ సొసైటీ పాత్రపై కడప ఫిలిం సొసైటీ అధ్వర్యములో జరిగిన సదస్సుకు సొసైటీ అధ్యక్షుడు డా. మల్లమాల వేణు గోపాల రెడ్డి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. గౌస్ కడపఫిలిం సొసైటీ కార్యక్రమను నివేదికను సమర్పించారు. ముఖ్య అతిథి తిరుపతి ఫిలిం కార్యదర్శి అయిన శ్రీ టి.మాధవయ్య ప్రభుత్వకళాశాల ఆంగ్లో ప్రాధ్యాపకులు శ్రీ జి. బాల సుబ్రహ్మణ్యం శ్రీ యస్. రామప్ప నాయుడు శ్రీ జె. పి. సుబ్బయ్య కర్నూలు ఫిలిం సొసైటీ ప్రతినిధి శ్రీ హరి శ్రీ పి. సోమన్న, యం. సుబ్బారావు, వై. హరినాథ్, శ్రీ జాన మద్ది హనుమచ్ఛాస్త్రి పాల్గొన్నారు.

తొలుత శ్రీ వై. వి. శేషారెడ్డి స్వాగతం పలికారు. శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు. "ప్రాణం ఖరీదు" చిత్రం ప్రదర్శింప బడింది.

కరీంనగర్ కార్మికులసంఘ ఎన్నికలు

కరీంనగర్ జిల్లా విద్యుత్తు సంస్థలో పనిచేయు చున్న ఐ. టి. ఐ. కార్మికులు జనరల్ సెక్రెటరీ, శ్రీ యాసిన్ కాన్, సమక్షములో శ్రీ కె. రఘోత్తమ రెడ్డి అధ్యక్షతను సమావేశమై విద్యుత్తు సంస్థలో పనిచేయుచున్నటు వంటి కార్మికులకు వీరభ్యర్థి సంస్థలో గుర్తింపు గూర్చి చర్చించుకుని ఎన్నికలు జరిపారు. ఈ క్రింది వారు కార్యవర్గానికి ఎన్నికయినారు.

అధ్యక్షులు : శ్రీ ఎస్. వెంకట్రావు రావు, ఉపాధ్యక్షులు శ్రీ పి. హెచ్. బాల్ రెడ్డి, శ్రీ వి. వెంకటు వర్ధర్యు కార్యదర్శి శ్రీ ఎస్. పి. స్వామి, సహాయ కార్యదర్శి: శ్రీ వయ్యద్ భాజా హుస్సేన్, కార్య నిర్వాహక కార్య దర్శులు శ్రీ యుం. డి. ఫసియుద్దీన్, యస్. జమీరుద్దీన్ అహ్మద్.

భారతపత్తి మార్కెటింగ్ సభ్యుల సంధ్యాల సందర్శన

స్థానిక అయన్పు క్లబ్బు వారు భారత వ్యవసాయ, ప్రత్తి శాస్త్రజ్ఞులగు భారత ప్రత్తి మార్కెటింగు సమాఖ్యకు చెందిన హెచ్. 4, ప్రత్తి రకమును కని పెటిన డా: జి. టి. పటేలు, గుజరాతు ప్రభుత్వ సీనియరు పైంటిను లాంఫారం శాస్త్రజ్ఞులు శ్రీ అప్పారావు, సి. ఎస్. ఐ. ఆర్. నిపుణులు : డా : సిద్దికీ, కోయం బత్తూరు, సీనియరు పైంటిను శ్రీ కమలనాథన్, డా : హరిహరన్, వర్దార్ కాట్నన్ సింగు, నంద్యాల ప్రత్తి పరిశోధనా స్థానమునకు విచ్చేసినపుడు వారిని సన్మానించి వారికి జ్ఞాపక చిహ్నాలు ఇచ్చారు. సభకు శ్రీధాన శ్రీనివాసు అధ్యక్షత వహించారు. శ్రీనివాసనగర సహకార గృహ నిర్మాణ సంఘ అధ్యక్షులు శ్రీ మేడా రాజ గోపాల్ నెట్ శాస్త్రజ్ఞులను పరిచయం చేశారు. కార్యదర్శి శ్రీ భవనాశి రామమూర్తి నివేదికను చదివారు. నంద్యాల ప్రత్తి పరిశోధనా కేంద్ర నిపుణులు శ్రీ జి. ఆర్. సత్యకి నిపుణులు మొరుగు రకం ప్రత్తి విత్తనాలను తయారు చేయు అవకాశాలను పరిశీలించుటకు వచ్చారని తెలిపారు. శాస్త్రజ్ఞులు ప్రత్తి పరిశోధనను గురించి శీతల, ఎరువులు, క్రిమి సంహారక మందులను వాడడము గురించి వివరంగా మాట్లాడారు. శ్రీ ఎం. ఆంజనేయ గుప్త కృత జ్ఞతలు తెలిపారు.

రైతుసేవా సహకారసంఘం

తిమ్మమనుంద్రం రాయలసీమ రైతు సేవా సహకార సంఘంవారు యీటీవల సమావేశ సభను ఏర్పాటు చేశారు. సభకు నల్లపరెడ్డి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. సొసైటీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జి. వి. యస్ భగవాను, సర్పంచ్ శ్రీ వై. రవీంద్రరెడ్డి పాల్గొన్నారు. సొసైటీ ప్రెసిడెంటు శ్రీ జి. సుబ్బన్న, రాయవరం గ్రామీణ బ్యాంకు మేనేజరు శ్రీ కుమారస్వామి, విశ్వనాథరెడ్డి ప్రసంగించారు. మోటరు వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ ప్రభాకరరెడ్డి నివేదికను సమర్పించారు. గ్రామ అభివృద్ధి అధికారి శ్రీ సుబ్బరామయ్య వందన సమర్పణ గావించారు.

బద్వేలులో మాజీ సైనిక సంఘం

కడప జిల్లా బద్వేలులోఇటీవల ఆర్మీలో పనిచేసిన పాత ఉద్యోగులు సంఘంగా ఏర్పడినారు. ఈ క్రిందివారితో కార్యవర్గం ఎన్నికంబంది.

సంఘ అధ్యక్షులు— శ్రీ యస్. ఇమామ్ సాహెబ్, ఉపాధ్యక్షులు శ్రీ సి. సామయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ టి.శ్రీనివాసాచార్యులు, ఉప కార్యదర్శి శ్రీ రాజేంద్రనాథ్, కోశాధికారి శ్రీ జె. రాజగోపాలరావు, కార్యవర్గ సభ్యులు సర్వశ్రీ యస్. బాదుల్లా సాహెబ్, బి. రత్నయ్య, యస్. ప్రభుదాస్.

రత్నపల్లిలో హరిజనకాలనీ

కర్నూలుజిల్లా, డోను తాలూకా, రత్నపల్లిలో షెడ్యూల్డు కులాలకు కేటాయించిన ఇండ్ల స్థలాలలో, ఇళ్ల నిర్మాణానికి 48 మంది హరిజనులకు ఒక్కొక్కరికి రు. 150 వంతున రూ. 7,200 లు తాశిల్దారు శ్రీ యస్. ఎడ్విన జేనను పంపిణీ చేశారు.

అంతకుముందు వెల్దుర్తి, హెడ్ విలేజి మున్సిఫ్ శ్రీ బి. నరేంద్రనాథ రెడ్డి హరిజన కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. ఈ కాలనీకి ఆనుకొనివున్న 15 ఇండ్ల మంది స్వంత భూములకు పట్టాలు ఇచ్చిన నిర్మాణానికి దానంగా లంచ్చివ్వడంకు "శ్రీ నరేంద్రనాథ రెడ్డి నగర్"గా దీనికి పేరు పెట్టారు.

ప్రభుత్వం లంచ్చే డబ్బుకై ఎదురు చూడకుండా గ్రామస్థులంతా శ్రీ తామలింగా రెడ్డి, విలేజ్ మున్సిఫ్ శ్రీ హనుమంతరెడ్డి అందించిన సహాయ సంపత్తితో, హరిజనులు శ్రమదానంచేసి 48 ఇండ్లు కట్టుకొన్నారు.

శ్రమదానానికి సర్పంచ్ శ్రీ బి. రామలింగా రెడ్డి అధ్యక్షత వహించారు.

తాలూకా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ యస్. మస్తాను, ఇండ్ల స్థలాల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. మల్లారెడ్డి, గ్రామకరణం శ్రీ పి. వి. సుబ్బయ్య, యువజన సంఘసభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెల్దుర్తి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ కాజా హుసేను వందన సమర్పణ చేశారు.

ఉరవకొండలో జనాభా విద్యపై సదస్సు

అనంతపురం జిల్లా విద్యా విస్తరణాధికారి కుమారి జె. ఆశీర్వాదమ్మ సర్వజ్ఞ నలో ఉరవకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణములో ఇటీవల జనాభా విద్యపై సదస్సు ఏర్పాటు చేయ బడింది. తొలుత వైద్య అధికారి డా: ఆర్. రామయ్య మాట్లాడుతూ ఈ సదస్సు ముఖ్యంగా విద్యార్థులకు ఉద్దేశింపబడినదని, జనాభా పెరుగుదలవల్ల సాంఘికంగా, ఆర్థికంగా కలుగు మార్పులను గురించి తెలియజేయడమే ఈ సదస్సు ముఖ్యోద్దేశ్యమని చెప్పారు. తాశిల్దారు శ్రీ జి. కృష్ణయ్య సభకు అధ్యక్షత వహించారు. పరిషత్ బాలికోన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎ. ఎస్. కస్తూరి బాయి, స్కూలు అసిస్టెంట్ టి. ఎస్. కుమంకుమారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్ కుమారి బి. మంగమ్మ, కస్తూరి బాయి మహిళా మండలి కార్యదర్శి శ్రీమతి బి. సుభద్రమ్మ, తాలూకా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ జె. ఎస్. గోపాలకృష్ణ ప్రభృతులు ప్రసంగించారు.

కొనకొండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా: ఎం. శ్రీరాములు, తమ సిబ్బంది సాయముతో కుటుంబ నియంత్రణకు సంబంధించిన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు.

పదేళ్లలో ప్రతి బాలునికి పౌష్టికాహారం

న్యూఢిల్లీ, మార్చి 7 :

పదేళ్ల తర్వాత ఏ ఒక్క బాలుడుగాని, బాలికగాని ఆకలితో నీరసించి విదురపోకుండా చూడటానికి భారతదేశ నాయకులు కృషి చేయాలని ఉప ప్రధానమంత్రి శ్రీ చరణ్ సింగ్ ఉద్బోధించారు.

అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా ఇక్కడ ఏర్పాటైన ఒక ఉత్సవంలో దేశంలోని కటిక దారిద్ర్యాన్ని గురించి శ్రీ చరణ్‌సింగ్ బాలా ఉద్దేశంగా మాట్లాడారు.

దేశానికి మార్గదర్శక విధానాలు రూపొందించే వారిపైనే బాలలకు మంచి దీవిస్తత్తు ఏర్పాటు చేయవలసిన బాధ్యత కూడా ఉందని ఆయన చెప్పారు.

అంతర్జాతీయ బాలల సంవత్సరంనిమ్పాంగా రెండు ప్రత్యేక తపాలా బిళ్లలను, నాలుగు నాణాలను ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి విడుదల చేశారు. 25 పైసల తపాలా బిళ్లలో మహాత్మాగాంధి ఒక చిన్న పాపను కౌగిలిస్తున్న చిత్రం. 100 పైసల తపాలా బిళ్లలో ఒక చిన్నారి, "బాలల సంతోషం—జాతికి గర్వకారణం" అన్న నినాదంఉన్నారుు. ఈ సందర్భంగా విడుదల చేసిన రు. 50, రు. 10 నాణాలు కలెక్టర్కోసం ఉద్దేశింపబడినవి. 10 పైసలు, 5 పైసల నాణాలు మాత్రం నాడుకలో ఉంటాయి.

గిరిజన, గ్రామీణ ప్రాంతాలలో దారిద్ర్యంతో అలమటించే చెంచిటి, గుడ్డి, అంగవైకల్యం ఉన్న బాలలను బాగు చేయటానికి ప్రదీప్తం చేసే కృషి మాత్రమే సరిపోదని శ్రీ జత్తి చెప్పారు. బాలల సంక్షేమంకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ బాలల నిధికి పౌరులు స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వాలని శ్రీ జత్తి అభ్యర్థించారు. అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా 'యునిసెఫ్'కి విరాళం ప్రకటించిన మొదటి దేశం భారత దేశమని, బాలలకోసం జాతీయ విధానం రూపొందించే దేశం కూడా మొదటిది మన దేశమేనని ఆయన తెలిపారు.

బాలల ఆరోగ్యం, విద్య, క్షేమం, సాంఘిక సంక్షేమంకోసం ప్రధానమంత్రి అధ్యక్షతన గల జాతీయ బాలల బోర్డు జాతీయ కార్యాచరణ ప్రణాళికను ఆమోదించినట్లు శ్రీ జత్తి చెప్పారు.

ఈ ఉత్సవానికి ఉపరాష్ట్రపతి, ఉపప్రధాన మంత్రి వచ్చినపుడు పెద్ద పూలదండలతో కొంతమంది బాలలు స్వాగతం పలికారు. ఈ ఉత్సవాన్ని విద్యా మంత్రిత్వశాఖ నిర్వహించింది.

కార్టర్ మధ్యప్రాచ్య సందర్శనపై ఖలీల్ ఆశాభావం

కైరో, మార్చి 7:

ఈ వారంలో అమెరికా అధ్యక్షులు శ్రీ కార్టర్ ఈజిప్టు, ఇజ్రాయిల్ సందర్శన ప్రయోజనకరమయిన పరిణామమని, ఇజ్రాయిల్‌తో శాంతి సంధి చేసుకోవడం సాధ్యమేనన్న ఆశతోంగుతోందని ప్రధాన మంత్రి శ్రీ ముస్తఫా ఖలీల్ చెప్పారు.

శ్రీ కార్టర్ సందర్శన పర్యవసానాలకు సంబంధించి తాను చేసిన ప్రకటనపై శ్రీ ఖలీల్ విలేకరులతో ఈ సంగతి తెలిపారు. ఇజ్రాయిలీ మంత్రివర్గం కూడా అమెరికా దౌత్య ప్రతిపాదనలను అంగీకరించింది. కార్టర్ శాశ్వత అంతర్యం పట్టడం తప్పదు అనేనా? అని ప్రశ్నించగా "అన్నమాటే గదా!" అని శ్రీ ఖలీల్ జవాబిచ్చారు. ఇజ్రాయిల్ అమెరికా ప్రతిపాదనలను అంగీకరించిన విషయం శ్రీ కార్టర్ స్వయంగా టెలిఫోనులో శ్రీ అన్వర్ సాదత్‌కు తెలిపారు. అలాగే సాదత్ వెంటనే ఏలాటి వ్యాఖ్యానం చెయ్యలేదు.

రాష్ట్ర సంస్థచే రు. 2 కోట్లు విలువచేసే చేపలు ఎగుమతి

కర్నూలు, మార్చి 7 :

రాష్ట్ర మత్స్యపరిశ్రమాభివృద్ధిసంస్థ గత ఏడు మాసాలలో రు. 2 కోట్ల విలువచేసే చేపలు, చేపల ఉత్పత్తులను సుమతి చేసినట్లు సంస్థ మేనేజింగ్ డైరక్టరు శ్రీ విలియమ్స్ చెప్పారు. వీలయినంతవరకు విదేశములకు పెరుగుట పరమాణానికి కర్నూలు పట్టణంతో బటు రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలలో చేపల కొనుగోలు కేంద్రాలను తెరిచేందుకు ఏర్పాట్లు జరుగుతున్నారుని ఆయన అన్నారు. రాష్ట్రంలో చేప పిల్లలను పెంచే క్షేత్రాలను అభివృద్ధి పరచటానికి సంస్థ యోచన చేస్తున్నదని, వార్షికంగా ఒక కోటి చేప పిల్లలను ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నదని ఆయన చెప్పారు.

పోరంపాడులో రు. 16 లక్షల వ్యయంతో చేప పిల్లలను పెంచే క్షేత్రాలను సంస్థ అభివృద్ధి పరుస్తోందని, మత్స్యశాఖ డి.పి.ఎ.పి. పథకంక్రింద అందజేసిన నిధితో కడపజిల్లాలోని పెన్నాలపరం, కర్నూలు జిల్లాలోని గాజులదిన్నెలలో చేపల కేంద్రాలను అభివృద్ధి పరుస్తుందని శ్రీ విలియమ్స్ పేర్కొన్నారు.

ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ అభివృద్ధి

హైదరాబాదు, మార్చి 7:

ఎలక్ట్రానిక్స్ పరిశ్రమను అభివృద్ధి పరచడం అవసరమని ఎలక్ట్రానిక్ కమిషన్ అధ్యక్షుడు శ్రీఫెవర్ వి. నాగ్ నాక్కి చెప్పారు.

ఆయన మిశ్రధాతువిగం లిమిటెడ్ వారు ఏర్పాటు చేసిన ద్వితీయ అంతర్జాతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ దేశంలో పారిశ్రామిక విస్తరణకి ఇతోధికంగా తోడ్పడుతుందన్నారు.

ఒరిస్సా మాజీ గవర్నరు శ్రీ అక్బర్ అలి ఖాన్ అధ్యక్షత వహించారు.

మిశ్రధాతువిగం అధ్యక్షుడు, మేనేజింగు డైరక్టరు డాక్టర్ ఆర్. వి. తంపాంకర్ సిద్ధరబోయినలు పాల్గొన్నారు.

కంపాలా రాజధాని వైపుగా ఒబోటే సైన్యాలపురోగమనం

నైరోబి, మార్చి 7 : ప్రవాసంలోవున్న తమ సైన్యాలు కంపాలా రాజధానిపై దూకుతున్నవని ఉగాండా మాజీ అధ్యక్షులు శ్రీ మిల్టన్ ఒబోటే చెప్పుకొచ్చారు. దాడి చేస్తున్న సైన్యాలను తుదివరకు ప్రతిఘటించవలసిందిగా సైన్యానికి పెచురికపేసి పట్టు ఉగాండా రేడియో ప్రకటించింది.

ఏజంట్లు కావలెను

ఈ క్రింది పూర్తిలో ఆంధ్రపత్రిక, ఆంధ్ర పత్రిక వారపత్రిక, పాఠకులకు వారి స్వంతభాధ్యతపై పత్రికలను అమ్మే ఏజంట్లు కావలెను.

పూరు	జిల్లా
వరంగల్	కర్నూలు
నంతిపేట	విజయవాడ
బషీర్‌బాగ్	ఖమ్మం
మహబూబ్	అనంతపురం

మేనేజరు,
ఆంధ్రపత్రిక.



— మీరు కలలుగన్న ప్యాన్ ఇప్పుడు మీ యూరిలో
అన్నివిధ వివరములకు సంప్రదించండి

తయారీదారులు:
ఆర్. కె. ఎంటర్‌ప్రైజస్
గిరిరాజ్ లేన్, సుల్తాన్ బజార్,
హైదరాబాద్—500001.
ఫోన్: 44004

ADWAVE/KF/775 TEL

విజయవాడ మున్సిపాలిటి

నెం. B5—[illegible]/79 తేదీ. [illegible]—79

టెండరు నోటీసు

[illegible] ఈ దిగువ తెలుపబడిన పనులకు [illegible] టెండరు పిలుచుచున్నారు. టెండరు ఫారంలు [illegible] మధ్యాహ్నం 2—3—1979 తేదీన, కలెక్టరు అందుబాటులో కోరబడుచున్నవి. టెండర్లను అదే రోజు సా. 3—30 గంటలకు తెరవబడును. టెండరు నోటీసులు ఆఫీసు బోర్డులో అతికించి ఉంచబడును. టెండరు ఫారంలు ఆఫీసు పనివేళలలో పొందగలరు. టెండరు ఫారంలో పేర్కొనబడిన పనులకు సంబంధించిన ఎర్నెస్ట్ మనీలో 2% లేదా అదేరీతి బాండు రూపంలో టెండరు దారులు తమ టెండరుతో పాటు జతపరచవలెను.

క్రమాంకం	పనులపేరు మొత్తపు పని సంఖ్య	అంచనా మొత్తం	టెండరు ఫీజు	తరువాతి డిపాజిట్	టెండర్ ఫారం వెల
		రు.	రు.	రు.	రు.
1.	జనరల్ సెక్రటరీ సిబ్బందికు సరుకులు సరఫరా చేయుట కొరకు	30000	750	750	15
2.	ఆఫీసు పరికరములు —డిటో—	15000	375	375	10
3.	పని గడ్డి —డిటో—	40000	1000	1000	15
4.	ఇనుప నాళాలు, ఎడ్లబండ్లకు నాళాలు చేయుటకు —డిటో—	6000	150	150	4
5.	సున్నము — —డిటో—	8000	200	200	5
6.	బాకు సబ్బులు, కొబ్బరి నూనె డిటో	100000	2500	2500	15
7.	ఆర్. ఎస్. బండ్లకు పెయింటింగ్ సామగ్రి —డిటో—	20000	500	500	10
8.	ఏ ఎస్ ఏ అక్టు క్రింద సొప్పింగ్ ఆర్టికల్స్— —డిటో—	3000	75	75	3
9.	సీనాయిలు అండ్ స్పిరిట్—డిటో—	6000	150	150	5
10.	టుబాస్, టెట్టాల్, క్లీనింగ్ పౌడరు —డిటో—	14000	350	350	10
11.	మైల డబ్బాలు —డిటో—	20000	500	500	10
12.	చేతితో లాగుడు బండ్లు —డిటో—	10000	250	250	10
13.	ఆర్. సి. సి. చెత్త కుండీలు —డిటో—	45000	1125	1125	15

(సం) జి. నారయ్య,
కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసర్.

యజమానులారా!

మీకు నచ్చిన పథకాన్ని ఎంచుకోండి.

- గ్రూప్ గ్రాట్యూటీ జీవిత భీమా పథకము
- తిరిగి ప్రారంభించుకోగల ఒక సంవత్సరపు గ్రూప్ టర్మ్ అష్యూరెన్స్ పథకము
- గ్రూప్ సూపరేన్యుయేషన్ పథకము

మీరు పొందే లాభాల్ని గుర్తుపెట్టుకోండి.

- అమూల్యమైన పన్ను లాభాలు
- తక్కువ వ్రాత పని
- ఉచిత సాంకేతిక, చట్ట నిపుణుల సలహాలు
- అధికమైన ఉత్పత్తి
- ఉద్యోగులకు మీపట్ల సదభిప్రాయత

అధికోత్పత్తిని ఆశించే వివేకవంతులైన యజమానులు తమ ఉద్యోగుల కోసం ఏ ఒకటో తీసుకొని మూడు పథకాలలోనో భీమా చేస్తున్నారు. తమ జీవితాలకు భీమా ద్వారా ఆర్థిక రక్షణ వుందన్న ధీమాతో ఉద్యోగులు అధికమైన మరుకుదనంతో పని చేస్తారు.

ఇవిగో మా 3 పథకాలు:

గ్రూప్ గ్రాట్యూటీ జీవిత భీమా పథకము:

ఈ పథకం గాట్రీయ వద్ద పిలో యజమాని యొక్క పాత్ర అనగా లయపిలిటీ జీవం మొత్తాన్ని పేకలించడమే గాకుండా, అమూల్యమైన, అధిక తరహాలో రక్షణనిస్తుంది.

కాలంలో ఉద్యోగస్తునకు అకాలమరణం సంభవించే ప్రమాదానికి రక్షణగా-అతి తక్కువ వ్యయంతో ఉద్యోగులకు జీవితభీమా ద్వారా భద్రత కల్పించడం కోసం ఈ పథకం ప్రవేశపెట్టబడింది. ఉద్యోగుల డిపాజిట్‌తో-సంబంధపరచిన భీమా పథకానికి మారుగా అధర్మమైన పథకం ఇది.

గ్రూప్ సూపరేన్యుయేషన్ పథకము:

ఈ కొత్త తరహా పథకం యజమానులకు ఎంతో లాభసాటి అయినది. తమ ఉద్యోగులు రిటైరయిన తర్వాత ప్రతి ప

రేపే విడుదల

ఉదయం గం. 10-20 ని.ల ఆటతో

విజయవాడ	....	అన్నపూర్ణ ఎ/సి థియేటర్
విజయవాడ	....	మారుతీ సినిమా
గుంటూరు	....	శ్రీ విజయ టాకీస్
గుంటూరు	....	విజయలక్ష్మి టాకీస్
విశాఖపట్టణం	....	శ్రీ వెంకటేశ్వర థియేటర్
విశాఖపట్టణం	....	ప్రభాత్ టాకీస్
		(ఉదయం ఆటలు మాత్రమే)
రాజమండ్రి	....	వీరభద్ర పిక్చర్ ప్యాలెస్
రాజమండ్రి	....	మేనక ఏ/సి థియేటర్
కాకినాడ	....	వెంకటేశ్వర థియేటర్
కాకినాడ	....	దేవి ఏ/సి థియేటర్
నెల్లూరు	....	శ్రీనివాస సినీ థియేటర్
నెల్లూరు	....	విజయ మహల్
తెనాలి	....	వీనస్ పిక్చర్ ప్యాలెస్
తెనాలి	....	రామకృష్ణా థియేటర్
ఏలూరు	....	శ్రీ కల్పన థియేటర్
విజయనగరం	....	శ్రీలక్ష్మి నరస్వతి టాకీస్
మచిలీపట్నం	....	శ్రీ వెంకటేశ్వర టాకీస్
భీమవరం	....	శ్రీ లక్ష్మి టాకీస్
తణుకు	....	శ్రీ వెంకట్రామయ్య టాకీస్
అనకాపల్లి	....	రామకృష్ణాపిక్చర్ ప్యాలెస్
అమలాపురం	....	వెంకటేశ్వర టాకీస్
ఒంగోలు	....	రత్నమహల్ డీలక్స్ థియేటర్
గుడివాడ	....	భాస్కర్ టాకీస్
శ్రీకాకుళం	....	శ్రీ సీతారామ టాకీస్
బాడేపల్లిగూడెం	....	రేలంగి చిత్రమందిర్
చీరాల	....	భవాని థియేటర్
★	★	★
హైదరాబాద్	....	సుదర్శన్ 35 ఎంఎం
హైదరాబాద్	....	మీరా సినిమా
హైదరాబాద్	....	శీష్ మహల్
సికింద్రాబాద్	....	థియేటర్ అంజలి
సికింద్రాబాద్	....	శ్రీ దేవి
వరంగల్	....	కాకతీయ పిక్చర్ ప్యాలెస్
ఖమ్మం	....	కిన్నెరసాని థియేటర్
నిజామాబాద్	....	అశోక్ టాకీస్
★	★	★
తిరుపతి	....	మినీ ప్రతాప్ (ఏ. సి.)
తిరుపతి	....	వి. వి. మహల్
చిత్తూరు	....	ప్రమీల మహల్
కర్నూలు	....	నవరంగ్
కడప	....	శ్రీ లక్ష్మి రంగ 70 ఎంఎం
బళ్ళారి	....	రాధిక (ఏ. సి.) థియేటర్
అనంతపూరు	....	గౌరి సినీ కాంప్లెక్స్
నంద్యాల	....	రామ్‌నాథ్ టాకీస్



ఈ రోజు రాత్రి 9-30 గంటలకు కళాప్రపూర్ణ ఎన్. టి. రామారావుగారి వ్యాఖ్యానంతో వివిధభారతిలో శ్రీ భాస్కర్ చిత్ర వారి "మా వారి మంచితనం" చిత్రంపై రేడియో కార్యక్రమం వినండి.

ఈ రోజు ఉదయం గం. 11-20 లకు అన్ని ముఖ్య కేంద్రములలో అడ్వాన్సు బుకింగ్ కలదు.

కేంద్రబడ్జెటు: రాజేశ్వరరావు విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 7:

కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు కేంద్ర బడ్జెటును నిశితంగా విమర్శించారు. పార్లమెంటులో దానిని త్రోసివుచ్చడానికి వామ పక్ష, ప్రజాస్వామ్య పక్షాలన్ని చేతులు కలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆయన ఒక ప్రకటన చేస్తూ శ్రీ చరణ్‌సింగ్ బడ్జెటు సామాన్యులపై మోయలేని భారాన్ని మోపుతున్నదని, స్వార్థపరులైన వారిని దోచుకోవడానికి పాయపడుతున్నదని అన్నారు.

సి. పి. ఐ. (ఎం) ప్రతినిధివర్గం ఉప ప్రధాని శ్రీ చరణ్‌సింగ్‌ను కలుసుకుని సమ్మెలను వివరితంగా పెంచినందుకు తమ పార్టీ ఆందోళన చెందుతున్నట్లు తెల్పింది.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, నమ్రముఖర్జీ, జ్యోతిబసు, హరికిషన్ సింగ్ సూరజిత్‌ఉన్నారు.

ఇండో చైనాలో రష్యా సైనిక జోక్యం వుండదు: బ్రెజ్నేవ్

బెర్లిన్, మార్చి 7:

చైనా—వియత్నాం సంఘర్షణలో సోవియట్ యూనియన్ సైనిక పరమైన జోక్యం చేసుకోబోదని సోవియట్ నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్ నూతనప్రాయంగా చెప్పారు.

సోవియట్ యూనియన్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వోటు వేయడానికి భార్యతో పాటు వచ్చిన శ్రీ బ్రెజ్నేవ్‌ను విదేశీ విలేఖరులు అంతర్జాతీయ పరిస్థితి గురించి ప్రశ్నించగా "మేము పోరాటానికి దిగజారడం లేదు" అని ఆయన అన్నారని యుగోస్లావ్ వార్తాసంస్థ "టాంజగ్" పేర్కొన్నది.

శాంతి పరిరక్షించబడుతుందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, శ్రీ బ్రెజ్నేవ్ భార్య శ్రీమతి విక్టోరియా పెట్రోవాను జోక్యం చేసుకొని "అవును శాంతి సుస్థిరంగా ఉండాలి" అని సమాధానమిచ్చారు.

ఇది ఇలా వుండగా తాయ్‌లాండ్ ప్రధాని కంబోడియాతో తమ దేశ సరిహద్దును మూసివేస్తున్నట్టు బాంకాక్‌లో ప్రకటించారు. కంబోడియా దళాలు ఆదివారం వాడు తాయ్‌లాండ్‌లోకి ప్రవేశించాయి. ఈ సంఘటన సందర్భంగా ఒక తాయ్ సైనికుడు మరణించాడు.

తాయ్ సైనికులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు కూడా ప్రధాని ప్రకటించారు. ఆదివారం సంఘటన పాల్ పాట్ దళాలకు, కంబోడియా కొత్త ప్రభుత్వం దళాలకు నడ్డ సరిహద్దు వద్ద జరిగిన పోరాట పరిణామమని ఆయన చెప్పారు.

డి. బి. ఆర్. మిల్స్ లాకౌట్ ఎత్తివేతకు విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 7:

38 మంది ఎం. ఎల్. ఏ. లు డి. బి. ఆర్. మిల్లుల లాకౌట్‌ను ఎత్తివేయడానికి చర్య తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

సస్పెండ్ చేయబడిన పనివారిని తిరిగి చేర్చుకోవాలని కూడా వారు కోరారు.

పనివారల సమస్యలను పరిష్కరించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కార్మికమంత్రి శ్రీ జి. వెంకట స్వామిని కోరినట్లు శాసనసభ్యులు శ్రీ శివలాల్, శ్రీ జనార్దన రెడ్డి తెల్పారు. సికింద్రాబాదులోని డి. బి. ఆర్. మిల్లులలో ఫిబ్రవరి 19 వ తేదీన లాకౌట్ ప్రకటించారు.

బెల్లపుగిడ్డంగిలో అగ్నిప్రమాదం: వ్యక్తి సజీవదహనం

విశాఖపట్నం, మార్చి 7:

ఇక్కడికి 30 కిలో మీటర్ల దూరములో ఉన్న అనకాపల్లిలో బెల్లపు గిడ్డంగిలో నిప్పు అంటుకోగా బ్రహ్మన్ అనే 18 ఏళ్ళ వయసుగల కళాసి సజీవ దహనం కాగా, మరో ఇద్దరికి ఒళ్ళు బాగా కాలిపోయింది.

కళాసీలు లారీలలోకి బెల్లాన్ని ఎక్కిస్తూ ఉండగా గిడ్డంగిలో ఉన్న కిరసనాయిలుకి ప్రమాదం వలన చేత నిప్పు అంటుకుంది. గిడ్డంగి వాళ్లు ఉన్న ఒకే ద్వారము నుండి ఎట్లాగో బతికి బయట పడ్డారు కాని సదరు బ్రహ్మం మంటలకి ఆహుతి అయ్యాడు.

దీనివల్ల రూ. 1.75 లక్షల మేరకు ఆస్తి, బెల్లపు టన్నులు నాశనమయ్యాయి.

రాష్ట్రంలో హరిజనులపై అత్యాచారం: కేంద్రంచే సమాచార సేకరణ

న్యూఢిల్లీ, మార్చి 7:

ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులపై జరిగినట్లు చెప్పబడుతున్న అత్యాచారాల గురించిన సమాచారాన్ని రేడియాంగళాల సేకరిస్తున్నదని లోక్‌సభకు సభాపతి శ్రీ కె. ఎస్. హెగ్డే తెలియజేశారు.

ప్రశ్నోత్తరాల సమయం ముగియగానే జనతా సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులపై అత్యాచారాల విషయాన్ని ప్రస్తావించారు.

ఒకటి రెండు రోజుల్లో సమాచారం అందవచ్చని వారికి శ్రీ హెగ్డే తెలిపారు.

ఈనెల 30 న రైల్వే పనివారల 'కోర్కెల దినం'

న్యూఢిల్లీ, మార్చి 7:

దేశములోని అన్ని రైల్వే డివిజనల్ ప్రధాన కార్యాలయాల ముందు వర్క్‌షాపుల ముందు కోర్కెల పరిష్కారానికి మూకుమ్మడిగా ఈనెల 30వ తేదీన ప్రదర్శనలు జరుప వలసిందిగా భారతీయ రైల్వే పనివారల సమాఖ్య తమ సిబ్బందికి పిలుపు నిచ్చింది.

బి. ఎస్. డబ్ల్యు. ఎస్ ఇక్కడ గత ఆదివారము సమావేశమై 26 కోర్కెల బాబితాను ఆంగీకరించి ఈనెల 30వతేదీ కోర్కెల దినంగా పరిగణించడానికి తీర్మానించింది.

— ○ —

షాపై విచారణకు ప్రత్యేక కోర్టు

టెహరాన్, మార్చి 7:

ఇరాన్‌షా రాజుపై పరోక్షంగా న్యాయ విచారణ జరుపడానికి ప్రత్యేకమైన న్యాయస్థానం కొద్దిరోజులలో ఏర్పాటవుతుందని డిప్యూటీ ముఖ్యమంత్రి అమీర్ ఇంతజాం వెల్లడి చేశారు.

మాజీ ఎక్సయిజు సబ్-ఇన్‌స్పెక్టరుకు 2 ఏళ్లు కఠినశిక్ష

హైదరాబాదు, మార్చి 7:

విశాఖపట్టణం జిల్లాలోని గోపాలపట్టణం రేంజి మాజీ ఎక్సైజు ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. సైదిరాజుకు అవినీతి నిరోధక చట్టం క్రింద రెండేండ్లు కఠిన జైలు శిక్ష, రు. 10,000 జరిమానాలనుహైదరాబాదు లోని ఎస్. పి. ఇ, అండ్ ఎ. సి. బి. కేసుల ప్రత్యేక జడ్జి శ్రీ కె. వి. రాఘవరావు విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో 6 నెలలు సాధారణ జైలు శిక్షను అనుభవించాలని జడ్జి తీర్పు చెప్పారు.

సబ్ ఇన్‌స్పెక్టరుకు ఉన్న ఆదాయ వనరులను మించి ఆస్తులు కలిగి ఉన్నాడనే ఆరోపణ క్రింద ఈ కేసు పెటడం జరిగింది.

అనంతపురం జిల్లాలోని హిందూపురం మాజీ డిప్యూటీ సర్వేయర్ శ్రీ బకర్ సాహెబ్‌కు అవినీతి నిరోధక చట్టం క్రింద రెండేండ్లు కఠిన జైలుశిక్ష, రు.100 జరిమానా ఆదనపు ప్రత్యేక జడ్జి విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో రెండు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని జడ్జి తీర్పు చెప్పారు.

హిందూపురం తాలూకా లోని గోరంట్ల ప్రాంతంలోని గుమ్మయ్య గారి పల్లె గ్రామ నివాసి నుంచి రు. 100 లంచం అడిగి తీసుకున్నట్లు ఈయనపై కేసు పెటబడింది. ఈ వ్యక్తికి చెందిన బ్యాంకు అకౌంటు భారమి విభజన విషయంలో పై లంచము అడిగి తీసుకోవడం జరిగింది.



H. O. గాంధీనగర్,
విజయవాడ-520003
రిజిష్టర్డు నెం. 3388.

త్రిలలిత సేవింగ్స్ & ఫైనాన్స్ కార్పొరేషన్

మా "పద్మిని" గ్రూపు మొదటి డ్రా కర్నూలుజిల్లా నంద్యాలలో 1979 మార్చి 11వ తేదీ సాయంత్రం గం. 4 లకు తీయబడునని తెలియజేయుటకు సంతసించుచున్నాము

సభాస్థలి: శ్రీ అంజనేయస్వామివారి దేవస్థానం
సభాధ్యక్షులు: శ్రీ S. B. నబీ సాహెబ్ (X- M.L.A.)
"డా" నిర్వహణ: శ్రీ ఎల్. బాలగంగాధర రెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, R&B)
కార్యక్రమనిర్వాహకులు: శ్రీ యన్. వెంకటసుబ్బయ్య, పార్టనర్.

[ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వైశ్య యువజన సంఘ సమీక్ష]

మా ఏజంట్లను, సభ్యులను ఇదే ఆహ్వానముగా భావించి "డ్రా"కి విచ్చేసి కార్యక్రమమును జయప్రదం భావించవలసినదిగా కోరుచున్నాము.

విజయవాడ 7-3-79

ఇట్లు,
కొప్పరపు ప్రహ్లాదగుప్త, మేనేజింగ్ పార్టనర్.

కోళ్ళ పారముల కొక ప్రత్యేకత
మన్నికలో పేరెన్నిక గన్నవి
విదేశ సాంకేతిక సహకారముతో తయారగుచున్నవి.
విదేశములకు కూడా ఎగుమతి చేయబడుచున్నవి.

ఉత్పత్తిదారులు:
లైట్ రూఫింగ్స్ లిమిటెడ్
226, బాయిస్ రోడ్డు, మద్రాసు—600086. ఫోన్: 810725/6/7

వివరములకు:
బాలాజీ అండ్ కంపెనీ,
(తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు)
పెద్దిభొట్లవారి వీధి, గవర్నరుపేట, విజయవాడ. ఫోన్: 74979.